ANDHRA JYOTI, Vijayawada Regd No H 543

ఉదయం 122184 ★★ Telephone: 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	పిజెంట్ ద్వారా రు నపై	పోస్టుద్వారా రు నపై
ఒక మాసానికి	3-25	3-75
మూడు మాసాలకు	9-50	11-25
ఆరు మాసాలకు	19 00	22-50
సంవత్సరానికి	38-00	45-00

మేనేజింగ్ డైరెక్టర్
ఆంధ్రజ్యోతి, పో. బా నెం. 334, విజయవాడ-2

సంపుటి 7 :: సంచిక 128 | విజయవాడ, నవంబర్ 8, 1966 మంగళవారం | 6 పేజీలు :: 10 పైసలు

చేతి పనులవారికి స్వేచ్ఛ

ప్రాగ్ నవంబర్ 7 — ప్రభుత్వంతో సంబంధం లేకుండా దేశంలోని చేతి పనులవారు స్వేచ్ఛగా తమ పని తాము చేసుకోవడానికి మొదటి సారిగా ఇప్పుడు అవకాశం లభించింది. అంటే ఇదివరకు వీరు చేసే ప్రతి పనికి ప్రభుత్వం అనుమతి పొందాలి. ఇప్పుడు ప్రయోగాత్మకంగా నూరుమంది తాపీ పనివారికి, 50 మంది దర్జీలకు, 42 మంది జరదోజ్ కారులకు స్వేచ్ఛ యివ్వబడింది.

ఢిల్లీలో అతిఘోరంగా అల్లకల్లోలం

గోవధ నిషేధప్రదర్శకులు దౌర్జన్య చర్యలకు దిగగా పోలీసు కాల్పులు

అధికారుల ప్రకటన ప్రకారం ఇద్దరి మరణం, ఆరుగురికి తీవ్ర గాయాలు, అనధికారుల అంచనా ప్రకారం ఐదుగురి మరణం, 200 మందికి గాయాలు

రేడియో, ట్రాన్స్‌పోర్ట్ భవనాలకు చిచ్చుపెట్టడానికి యత్నం

స్వామి రామేశ్వరానంద ఉద్రిక్త ప్రసంగం అల్లర్లకు మూలకారణమని నందా వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 7 —

నేడు పార్లమెంటు భవనం ముందు గోవధ నిషేధ ప్రదర్శకులు లక్షల సంఖ్యలో గుమిగూడి, దౌర్జన్యపూరిత ప్రదర్శనలను జరపగా పోలీసులు కాల్పులు సాగించారు.

ఈ కాల్పులలో ఇద్దరు మరణించారని, ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారని లోకసభలో హోం మంత్రి శ్రీ నందా ప్రకటించగా, అనధికారుల అంచనాప్రకారం చనిపోయినవారు అయిదుగురు, గాయపడినవారు రెండు వందల మంది.

దౌర్జన్యపూరితమైన ఈ ప్రదర్శనల తర్వాత ఢిల్లీలో 48 గంటలపాటు కర్ఫ్యూ ప్రకటించారు. ప్రదర్శకులు ఆకాశవాణి భవనానికి, ట్రాన్సుపోర్టు భవనానికి చిచ్చుపెట్టడానికి ప్రయత్నించారు. వాటి అద్దపు కిటికీలను పూర్తిగా పగులగొట్టారని, వాటి ఆవరణలోని కార్లకు, స్కూటర్లకు నిప్పుపెట్టారని తెలుస్తున్నది.

నగరంలో నేడు పూర్తిగా హర్తాళ్ జరిగింది. రేడియో వార్తల ప్రకారం అక్కడక్కడ దోపిడీలు కూడా జరిగాయి.

మరణించిన అయిదుగురిలో ఒక పోలీసు కన్స్టేబిల్ వున్నారు. ప్రదర్శకుల రాళ్ళ దెబ్బలవల్ల అతడు మరణించాడు. గాయపడిన వారిలో 70 మందివరకు పోలీసులున్నారు.

ఇక్కడ వర్తకులు పూర్తిగా హర్తాళ్ పాటించారు. దుకాణాలన్నీ మూసివేయబడ్డాయి. నేటి మధ్యాహ్నం మూడు గంటలవరకు గంటలపాటు కర్ఫ్యూ విధించారు.

ప్రదర్శకులు జరిపిన దౌర్జన్యాలవల్ల నగరంలో పబ్లిక్, ప్రయివేటు ఆస్తిపాస్తులకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. పెక్కు భవనాలకు, కార్లకువారు తీవ్ర నష్టం కలిగించారు.

పోలీసుల కాల్పులు జరిపిన 30 నిమిషాలలో పార్లమెంటు ఆవరణ నుంచి ప్రదర్శకులు పూర్తిగా చెదరి పోయారు.

పార్లమెంట్ భవనం సమీపంలో ఆలిండియా రేడియో, రవాణా సంస్థకు చెందిన భవనంతోసహా కొన్ని భవనాలకు ప్రదర్శకులు నిప్పుపెట్టారు.

ప్రదర్శకులు పెక్కు కార్లను తగులబెట్టారు మరి కొన్నింటిని ధ్వంసం చేశారు.

పార్లమెంటు భవనం ముందు ప్రదర్శకులను చెదరగొట్టడానికి సాయుధ పోలీసులను రప్పించారు. సాయుధ పోలీసులు ఆ ప్రాంతంలో గస్తీ తిరగడంతో ప్రదర్శనలకు స్వస్తి చెప్పారు.

కొంతమంది సాధువులు పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించడానికి యత్నించడంతో ఈ అల్లరి ప్రారంభమైంది. పోలీసులు ప్రదర్శకులపైకి, ప్రముఖ సాధువులు ప్రసంగిస్తున్న వేదికపైకి ముందు బాష్పవాయువు ప్రయోగించారు. దానివల్ల ఫలితం లేకపోవడంలో లాఠీచార్జీ, ఆ తర్వాత కాల్పులు జరిపారు.

కాల్పులు 15 నిమిషాలపాటు జరిగాయి. ప్రదర్శకులను పోలీసులు తరిమివేశారు.

పి.టి.ఐ. కార్యాలయం భవనంపైకూడా ప్రదర్శకులు రాళ్ళు రువ్వారు.

ప్రదర్శకులపై పోలీసులు పెక్కుసార్లు కాల్పులు జరిపారు. ప్రదర్శకులలో కొంతమంది విపరీతంగా రాళ్ళు రువ్వారు.

పటౌడీ శ్రీమతి, పిల్లలు పి. టి. ఐ భవనంలో తలదాచుకున్నారు.

డ్యూటీలో వున్న మేజిస్ట్రేట్ కార్యాలయం ప్రకారం తీవ్ర పరిస్థితి జరుపులో పెట్టడానికి దోపిడీలకు సహాయకారిగా సైన్యం పిలవబడింది. ఇదివరకు, అంతకన్నా ఎక్కువ మంది సమావేశం కావడాన్ని నిషేధించే 144 సెక్షన్ అమలు పరచడం కనాట్ ప్లాసెస్ వద్ద న్యూఢిల్లీలో ఉన్నప్పటికీ పోలీసులపై రాళ్ళు రువ్వడం, ఇతర సమూహాలపై పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. పార్లమెంటు హౌస్ సెక్షన్ వద్ద కూడా బాష్పవాయువును ప్రయోగించారు.

ఆలిండియా రేడియో, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో రిసెప్షన్ కౌంటర్లను ప్రదర్శకులు నిప్పుపెట్టారు.

రిజర్వు బ్యాంకు బిల్డింగు వెనుకవైపు పటేల్ చౌక్‌లోని భవనంలో ప్రదర్శకులు ప్రవేశించి కిటికీ అద్దాలను పగులగొట్టారు. అక్కడ నిలిపివున్న కారులకు నష్టం కలిగించారు.

ప్రదర్శకుల మరో జట్టు వై. ఎం. సి. ఎ టూరిస్టు హాస్టల్‌లో ప్రవేశించి అక్కడి కిటికీ తలుపులను విరిచివున్న మోటార్ శకటాలను నష్టపరచారు.

పార్లమెంటు వీధికోరల వివిధ బ్యాంకులు, కంపెనీలలో నిలిచివున్న మోటార్ శకటాలకు నష్టం కలిగించారు. కనాట్ ప్యాలెస్‌లో శకటాలకు నిప్పుంటించారు. పార్లమెంటు భవనానికి వస్తూ అసఫాలీ రోడ్డుపైగల దుకాణాలపై రాళ్ళువేశారు. పలు దుకాణాల షోకేసులు, అద్దాలు పగిలిపోయినవి.

ట్రాన్స్‌పోర్ట్ భవనం సమీపంలో గల ఏ. టి. ఐ భవనానికి నిప్పుంటించేప్రయత్నం జరిగింది. రాళ్ళు రువ్వడంవల్ల కొన్ని టెలిప్రింటర్ మెషిన్ లకు నష్టం కల్గింది.

లోకసభలో హోంమంత్రి నందా ప్రకటన

ఢిల్లీలో నేడు జరిగిన పోలీసు కాల్పులలో ఎనిమిదుగురు తీవ్రంగా గాయపడ్డారని, వారిలో ఇద్దరు మరణించారని లోకసభలో హోంమంత్రి శ్రీ నందా ప్రకటించారు.

స్వామి రామేశ్వరానంద్ ఉద్రేకాన్ని రెచ్చగొడుతూ క్రోధావేశంతో ప్రసంగించిన తర్వాత అల్లర్లు ప్రారంభమైనవని ఆయన అన్నారు.

ట్రాన్స్‌పోర్టు భవన్, శ్రమభవన్ అవరణలోవున్న పెక్కు కార్లకు స్కూటర్లకు నిప్పుపెట్టారు.

గోల్‌డాక్ ధానవద్ద ఒక ఎన్. డి. ఎం. సి వ్యాన్ ఒక పోస్టల్ వ్యాన్‌ను తగులబెట్టారు.

హింసాత్మక చర్యలను ప్రోత్సహించినవారణంగా నగరంలో భయావహపరిస్థితి నెలకొన్నదని శ్రీ నందా చెప్పారు.

అరాజకత్వాన్ని, దౌర్జన్య ప్రియత్వాన్ని సమర్థించడానికి చర్యలను గైకొంటున్నట్టు హోంమంత్రి తెలిపారు.

పార్లమెంట్‌కు తగినంత మేరలో ఊరేగింపును అనుమతించవలసిందని ప్రభుత్వం విశ్వసించినట్లు శ్రీ నందా ప్రకటించారు. ఈ నిర్ణయం ప్రకారం పార్లమెంటుకు

(మిగతా 4 వ పేజీలో)

శ్రీ కామరాజ్ బసకు నిప్పు

కాంగ్రెసు అధ్యక్షులు సురక్షితంగా బయటపడగా, ఆయనవంటవానికి గాయాలు

న్యూఢిల్లీ, నవంబర్ 7—

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నివాస గృహానికి ప్రదర్శకులు నిప్పు పెట్టగా అది చాలవరకు దగ్ధమైనది. ఆయన వంటమనిషికి గాయాలు తగిలాయి.

ప్రదర్శకులు నిప్పుపెట్టిన సమయంలో శ్రీ కామరాజ్ ఇంట్లోనే నిద్రిస్తున్నారు. ఆయన సురక్షితంగా వున్నారు.

శ్రీ కామరాజ్ డ్రాయింగు రూములో సామానులు బాగావరకు పాడైపోయినవి.

శ్రీ కామరాజ్ నిద్రిస్తున్నగదిని ముట్టడించాలన్నది ప్రదర్శకుల సంకల్పం.

ఆయన ఇంట్లో వుండగానే వారు ఇంటిపైకి రాళ్లు రువ్వారు. అయితే ఇంటివద్ద గస్తీవున్న సెక్యూరిటీఉద్యోగి గాలిలోకి విస్టర్ ప్రేల్చారు. కాని ప్రదర్శకులు చెదిరిపోలేదు. పెట్రోలుపోసి అంటించినగడ్డలను వారు శ్రీ కామరాజ్ డ్రాయింగు రూములోనికి, భోజనం గదిలోనికి విసిరారు.

తాజావార్త

న్యూఢిల్లీ, నవంబరు 7 —

ఢిల్లీ ఆకాశవాణి కేంద్రంవద్ద రవాణా శాఖ భవనం వద్ద నేడు జరిగిన పోలీసు కాల్పులలో నలుగురు మరణించారని, 80 మంది గాయపడ్డారని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎ. ఎన్. ఝా పత్రికా గోష్ఠిలో తెలిపారు.

విద్యార్థి లోకంలో క్రమశిక్షణ ఆవశ్యకత

ఇండోర్ విశ్వవిద్యాలయం ప్రథమ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి అభిభాషణ

ఇండోర్, నవంబర్ 7—

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగి జీవన లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని, తమ దేశానికి, తాము విద్య నభ్యసించే విద్యాసంస్థలకు కీర్తిప్రతిష్ఠలను తేవాలని ఇండోర్ విశ్వవిద్యాలయం తొలి స్నాతక ప్రసంగంలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ సలహా యిచ్చారు.

క్రమశిక్షణాయుత జీవితానికి అలవడాలని, జీవిత లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ విద్యార్థులకు సలహా ఇచ్చారు.

ఇండోర్ విశ్వవిద్యాలయం తొలి స్నాతక ప్రసంగాన్ని చేస్తూ విద్యార్థులు ధైర్యంతో తమ కళాశాల జీవితాన్ని గడిపిన తర్వాత యదార్థ జీవితం గానికి వెడుతున్నారని, దీర్ఘ లక్ష్యమనేది లేకపోతే జీవితానికి ప్రయోజనమంటూ వుండబోదన్నారు.

విద్యార్థుల క్రమశిక్షణగల దేశ పౌరులుగా రూపొందిన పక్షాన ప్రజాస్వామిక వ్యవస్థ నటిష్టం చేయాలని రాష్ట్రపతి విద్యార్థులను కోరారు. విద్యార్థులు కేవలం స్వార్థ చింతనతో వ్యవహరిస్తే దేశానికి క్రమశిక్షణగల సేవకులుగా తోడ్పడలేరని వారు వాస్తవమైన జాతీయ కర్తలు లేక విద్యార్థులు కాలేరని అన్నారు. ప్రతి విద్యార్థి అదర్శములను ఏర్పరచుకోవాలన్నారు సత్పథికులై నడుతున్న విద్యార్థులు తమ జీవిత నేపథ్యాలను విద్యనభ్యసించిన విశ్వవిద్యాలయాన్ని తమ దేశాన్ని రాణి నటియాలని కోరారు.

ఇండోర్ విశ్వవిద్యాలయం రాష్ట్రపతికి గౌరవ డాక్టరేట్ బిరుదాన్ని ఇచ్చింది. ఈ గౌరవ పట్టాను పుచ్చుకోవడంవల్ల తాము ఈ విశ్వవిద్యాలయపు తొలి విద్యార్థి మయ్యామని రాష్ట్రపతి అన్నారు. ఇట్టి గౌరవ బిరుదులు విద్యార్థులకలెక్షిచి చదివి వినిపించి సంపాదించేకావని కేవలం లాంఛన ప్రదమైనవని సూచించారు. రాష్ట్రపతి విద్యార్థులు హింసా దర్శకులు అస్తులు, విధ్వంసకరు దిగరాదన్నారు.

తొలిత విశ్వవిద్యాలయ వైస్-చాన్సలర్ హెచ్. ఎస్. కామత్ ఈ విశ్వవిద్యాలయం వాణిజ్యం, వ్యాపార నిర్వహణ కళాశాలను ఏర్పరచనున్నదని నాల్గవ ప్రణాళికాకాలంలో ఈ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులు బోధనకు రు 60 లక్షలు ఖర్చుచేస్తామని తెలిపారు.

న్యూఢిల్లీ, నవంబర్ 7. 1966-67లో ప్రాథమ్య పూర్వకార్యక్రమంలో ఉన్నత విద్యకై ఇస్తున్న స్కాలర్ షిప్‌లు డి. పి. హెచ్ (పశ్చిమ బెంగాల్) ఎన్నిక చేయబడ్డారు.

జనరల్ ఎన్నికలకు కాంగ్రెసు టికెట్లు

పెక్కు ఆశ్చర్యకర నిర్ణయాలతో అధికారవర్గంవారి జాబితా

శివరామప్రసాద్, హరిశ్చంద్రప్రసాద్, ఎం. వి. సుబ్బరాజు, కృష్ణంరాజు బహదూర్‌ల మినహాయింపు

లోకసభకు కర్నూలుకు సంజీవయ్య, ఒంగోలుకు రఘురామయ్య, కావలికి గోపాలరెడ్డి, హైదరాబాద్‌కు బూర్గుల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 7—

ఆంధ్రప్రాంతంనుంచి లోకసభకు శాసనసభకు ప్రదేశ్ కాంగ్రెసు ఎలెక్షన్ కమిటీ నేడు చేసిన సిఫారసులలో పెక్కు ఆశ్చర్యకరమైన సూచనలు కనబడుతున్నవి

లోకసభలోని 41 స్థానాలకు ఇప్పుడున్న 43మంది సభ్యులలో 12 మందిని మాత్రం ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ సిఫారసు చేసింది.

ఆంధ్ర ప్రాంతంనుంచి అసెంబ్లీకి గల 194 స్థానాలకు ఇప్పటి సభ్యులలో 77 మందిని మాత్రమే సిఫారసు చేశారు.

ఇంకా ఆంధ్రప్రాంతంనుంచి అసెంబ్లీ స్థానాలకు పేర్లు సిఫారసు చేయడానికి ఈ సమావేశం అర్హమైనదికి, ముఖ్యమంత్రికి అధికారమిచ్చింది.

సమోర్య వర్గానికి చెందిన అయిదుగురు ఎలెక్షన్ కమిటీ సభ్యులు ఈ సమావేశానికి హాజరు కాలేదు.

వారు లేఖ వేసినట్లుగా ప్రకటించబడలేదు.

ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ మొత్తం పీఠాధిపతుల సమావేశమైనది.

సమోర్యవర్గానికి చెందినసభ్యులు రెండు సమావేశాలకు మాత్రం హాజరై, తమ పూర్తి సమాచారాన్ని అందచేయలేదన్న కారణంగా మిగతా సమావేశాలకు హాజరు కాలేదు.

అందువల్ల ఈ జాబితా ఏకగ్రీవంగా అమోదించబడినట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి వర్గం పేర్కొన్నా ఇది కేవలం అధికారపక్షం వారి జాబితాగానే మిగిలిపోయింది.

అయితే అభ్యర్థుల నిర్ణయం విషయంలో తమ విస్పష్టమైనదిగా వ్యవహరించినట్లు అభిప్రాయం కలిగించడానికి శ్రీ బ్రహ్మానంద

(మిగతా 4 వ పేజీలో)

కేంద్రమంత్రివర్గంలో మార్పులు ప్రతిపాదన

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గం చర్చ

న్యూఢిల్లీ నవంబర్ 7— కేంద్రమంత్రివర్గంలో మార్పులు చేయడం ఎంతవరకు సాధ్యమవుతుందనే అంశంపై కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నేడు చర్చ జరిపి, ఈ అంశంపై తుది నిర్ణయాన్ని పదవికి విడిచిపెట్టినట్లు లాబీ వర్గాలద్వారా తెలుస్తున్నది.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్

న్యూఢిల్లీ, నవంబరు 7— రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు సాయంత్రం ఇంగ్లాండు నుంచి ఢిల్లీకి తిరిగివస్తారు.

లోకంతీరు

"కొన్ని చీరల ఖరీదు చెల్లిస్తాను గాని, నీ పద్దు పుస్తకం చూపి చదువుంచు".





1966 నవంబర్ 8 మంగళవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ దశమి
దశమి : ప॥ 10.15 పుబ్బ : సా॥ 6.04
వర్జ్యం : రా॥ 12.37 నుంచి 2.15 వరకు

1966 నవంబర్ 9 బుధవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ ఏకాదశి
ఏకాదశి : ఉ॥ 7.23 ద్వాదశి : తె॥ 4.32
ఉత్తర : సా॥ 3.57
వర్జ్యం : రా॥ 11.33 నుంచి 1.00 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

మన అణ్వస్త్ర విధానం

అణుశక్తిని శాంతి ప్రయోజనాలకే వినియోగించాలని ఇండియా మొదటి నుంచి భావిస్తున్నది. ఈ విధానానికే అది ఇప్పటికీ కట్టుబడివున్నది. కాని, ఎప్పటికీ, శాశ్వతంగా ఇదే విధానానికి కట్టుబడివుండడం సాధ్యమా?

ఈ ప్రశ్నకు సమాధానం అణ్వస్త్ర రాజ్యాల వైఖరిపైనే ఆధారపడివుంది. అణ్వస్త్రాలవ్యాప్తిని నిరోధించాలని ఇండియా కూడా కోరుతున్నది. అయితే, వ్యాప్తి నిరోధానికి ఇండియా చెబుతున్న అర్థంవేరు, అణ్వస్త్ర రాజ్యాలు చెబుతున్న అర్థంవేరు. అమెరికా, బ్రిటన్, రష్యాలు ప్రస్తుతం అణ్వస్త్రాలు కలిగివున్న రాజ్యాలు తప్ప ఇతర రాజ్యాలు అణ్వస్త్రాలను తయారుచేయరాదని వాదిస్తున్నాయి. చైనాను చూసి ఇండియా అణ్వస్త్రాల ఉత్పత్తిని మొదలుపెట్టవచ్చునని, అప్పుడు ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య బలాబలాలు తారుమారు కాగలవని అమెరికా, బ్రిటన్‌ల భయం. అలాగే జర్మనీ అణ్వస్త్రాలను సేకరించుకోవచ్చునని రష్యా భయం. ఇందుచేతనే, అణ్వస్త్రాల ఉత్పత్తి హక్కును తమకు మాత్రం మిగుల్చుకుని, ఇతర రాజ్యాలకు విరాళించాలని ఈ అగ్రరాజ్యాలు ఆలోచిస్తున్నాయి.

అయితే, వ్యాప్తి నిరోధానికి ఇండియా చెబుతున్న అర్థం వేరు. అణ్వస్త్రాలను సంపూర్ణంగా నిషేధించాలని అది కోరుతున్నది. ఇది అందెలవారీగా జరగాలి. దీనికి మొదటి మెట్టుగా ఉత్పత్తిని ఆపివేయాలి. ఆ తర్వాత వివిధ దశలలో అణ్వస్త్రాల నిల్వలను క్రమంగా తగ్గించుకుంటూ, అంతిమ దశలో పూర్తిగా నిర్మూలించాలి.

దీనికి అగ్రరాజ్యాలు సుముఖంగా లేవు. కనీసం ఇండియా, తదితర అణ్వస్త్ర రహిత రాజ్యాలు కోరుతున్నట్టు, వాటికి సమష్టి రక్షణ కల్పించే ఒప్పందానికి కూడా అవి సిద్ధంగా లేవు. కేవలం ఇతర రాజ్యాలు అణ్వస్త్రాల రంగంలోకి దిగకుండా నిరోధించడమే వాటి ఆశయమైనట్టు కనిపిస్తున్నది. ఇందుకోసం ఇండియాపై అవి ఒత్తిడి తెస్తున్నాయి. వ్యాప్తి నిరోధానికి అంతర్జాతీయపు ఒప్పందాన్ని రూపొందించడానికి, దానిలో ఇండియా, తదితర రాజ్యాలను ఇరికించి, వాటి చేతులు కట్టివేయడానికి అవి యత్నిస్తున్నాయి.

ఈ ప్రయత్నంలో భాగంగానే మొన్న విశ్వరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని పరిగణించాలి. అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధంపై ఒప్పందానికి అడ్డువడే ఎట్టి చర్యలను తీసుకోరాదని సమితి అన్ని దేశాలకు విజ్ఞప్తి చేసింది.

ఇది మంచి విజ్ఞప్తికాదని ఎవరు అనరు. కాని, సూక్ష్మంగా ఆలోచిస్తే, అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధానికి అడ్డుగా నిలుస్తున్నది అగ్రరాజ్యాలేనని స్పష్టం కావడంలేదా? అణ్వస్త్రాల నిషేధంపై ఒప్పందానికి రాకుండా అని తాత్సారం చేస్తున్నందున, కనీసం అణ్వస్త్ర యుద్ధంనుంచి ఇతర దేశాలకు సమష్టి రక్షణ కల్పించే బాధ్యతను నిరాకరిస్తున్నందున, అణ్వస్త్రాలను ఎన్నటికి తయారుచేయరాదని కోరుతున్న ఇండియా వంటి దేశాల వైఖరి బలహీన పడిపోవడంలేదా? ఒక వంక చైనా నానాటికి అధిక శక్తివంతమైన అణ్వస్త్రాలను ఉత్పత్తి చేసుకుంటుండగా, ఇండియా ఎంతకాలం మిన్నకుండడం సాధ్యం కాగలదు?

మొన్న న్యూఢిల్లీ సభలో ఇండియా ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ చెప్పినట్టు, స్వీయ రక్షణావసరాలే మన అణ్వస్త్ర విధానాన్ని నిర్ణయిస్తాయి; నిర్ణయించాలికూడా.

రైతులకు ఋణ సౌకర్యాలు

వచ్చే అయిదేళ్ళలో ఆహారరంగంలో స్వయంసమృద్ధిని సాధించడానికి సాంద్ర వ్యవసాయాన్ని ముఖ్యమార్గంగా అనుసరించాలని కేంద్ర ప్రభుత్వం తలపోస్తున్నది. కొత్త సీటి వనరులను కల్పించి, కొత్తభూమిని సాగులోకి తీసుకురావడంకంటె ఇది సులభంగా, త్వరగా సాధించదగిన పనిగా ప్రభుత్వం భావిస్తున్నది.

హెచ్చు రాలుబడి ఇచ్చే మేలురకం విత్తనాలను వాడడం, ఎరువులను ఇంతకంటె ఉపయోగించడం, పండినదాన్ని రక్షించడానికి క్రిమిసంహార కౌషధాలను విరివిగా వినియోగించడం, ఆధునిక వ్యవసాయ పరికరాలను వాడుకలోకి తీసుకురావడం వంటి చర్యల ద్వారా ఆహారోత్పత్తి గణనీయంగా పెంచవచ్చునన్నమాట నిజమే. కాని, ఇది మన రైతుల వ్యయభారాన్ని హెచ్చు చేసేదిగా వున్నంతవరకు ఆచరణ సాధ్యంకాదని గుర్తించడం కూడా అవసరం.

సాంద్ర వ్యవసాయం అధిక వ్యయంతో కూడినది. మన రైతులలో అత్యధిక భాగం సన్నకారు రకానికి చెందినవారు. అయినప్పుడు వారు అధిక వ్యయాన్ని ఏ విధంగా భరిస్తారు? వారికి దీర్ఘకాలిక ఋణాలను తక్కువ వడ్డీకి సకాలంలో, సులభంగా అందజేయడం ప్రభుత్వ కార్యక్రమంలో ఒక ముఖ్య భాగం కావాలి.

ఇందుకు ఇప్పుడు కృషి జరుగుతున్నా, సంతృప్తికరంగా, సక్రమంగా జరగడం లేదనే ఫిర్యాదు వున్నది. బ్యాంకులు, సహకార సంస్థలకు తోడు ఇతర విధాలుగా కూడా పరపతి సౌకర్యాలను పెంపొందించాలి.

ఇండియాలో నిల్వవున్న పి. ఎల్. 480 పథకం నిధులను వ్యవసాయ పరపతి కల్పనకు వినియోగించుకోవచ్చునని అమెరికన్ ప్రభుత్వం సూచిస్తున్నదట. ఈనిల్వలు ఆయేటికాయేడు పెరిగిపోతూ, వాటి వినియోగం ఒక సమస్యగా తయారౌతున్నది. ఇండో-అమెరికన్ ఫౌండేషన్ స్థాపనకు దురదృష్టవశాత్తు దేశంలో ఆమోదం లభించలేదు. కాగా, కనీసం వ్యవసాయాభివృద్ధికైనా పి. ఎల్. 480 నిధులను వినియోగించడం యుక్తం కాదా?

ఏకాగ్రమనస్కత

జులియస్ సీజరు, నెపోలియను ఒకే సమయంలో పెక్కువనులు చేయగలిగేవారని ప్రతీతి ఇది కేవలం అపోహ మాత్రమేనని రష్యన్ డాక్టర్లు ప్రకటించారు.

మానవుని మనస్సు ఒకసారి ఒక్క విషయం మీదనే లగ్నం కాగలదట. ఏకకాలంలో అనేక విషయాలపై అది లగ్నం కాలేదట. ఎంత మేధావికైనా అది సాధ్యం కానవి వారి పరిశోధనలలో తేలిందట.

కాని, దీనికోసం లేబరేటరీలలో పరిశోధన చేయాలా! విద్యార్థులకు ఇది అనుభవంలోకి వచ్చే విషయమే కాదా? పుస్తకం ముందు కూర్చుంటే పేజీలు తిరిగిపోతూనే వుంటాయి. మనస్సు మాత్రం పరిపరివిధాల— ఆ రోజుటికోజున చూసిన సినిమా మీదికో, కాలేజీ జూలియట్ మీదికో, ఉక్కు ఫ్యాక్టరీ సమస్య మీదికో పోతూవుంటుంది. ఒక్కసారిగా ఇన్ని విషయాలను ఆలోచిస్తూనే పాఠాన్ని అవగాహన కూడా చేసుకోగలిగితే ఉత్తీర్ణులయ్యే విద్యార్థుల సంఖ్య ఎంతైనా పెరిగిపోదా?

కాని, రష్యన్ డాక్టర్ల పరిశోధనా ఫలితాన్ని మనవారు అంగీకరించకపోవచ్చు. మనకు అష్టావధానులు, శతావధానులు, సహస్రావధానులు కూడా వున్నారు. అష్టావధానులు ఏకకాలంలో చదరంగం ఆడతారు; పద్యం పూరిస్తారు; పువ్వులో, గంటలో లెక్కపెడతారు; ఇంకేవేవో చేస్తారు అదొక అద్భుత ప్రక్రియే. అటువంటివారి మనస్సులను కూడా పరిశోధించి రష్యన్ డాక్టర్లు ఒక నిర్ణయానికి రావడం మంచిదేమో!

చైనావారు కూడా అంగీకరించకపోవచ్చు. వారిదృష్టిలో సీజరు, నెపోలియన్‌ల కంటె, ప్రపంచంలో ఇప్పటివరకు పుట్టిన మహా మహులందరికంటె మావో గొప్పవాడు కదా? ఆయనకు సాధ్యంకాని పని వుంటుందా? అందుచేత రష్యన్ డాక్టర్ల పరిశోధన కేవలం "రివిజనిస్టు" ధోరణిలో వున్నదని వారొక ప్రకటన చేసినా అబ్బురం లేదు.

పర్షియన్ భాష—దానిలోగల మధురకవిత

సంస్కృతానికి పర్షియన్‌తో దగ్గరిచుట్టరికం వున్నది. అవి అక్క చెల్లెళ్ళు. ఒకే తల్లి కడుపున పుట్టిన అక్క చెల్లెళ్ళు కూడా. అయితే, అక్క (సంస్కృతం) పెద్ద ముత్తయిదువలే కొత్త "ఫ్యాషను" లను రోసింది. చెల్లెలు (పర్షియన్) రోజుకు ఒక రకంగా ముస్తాబు కావడానికి మోజుపడింది. ఈ విరుద్ధ ప్రవృత్తులే వాటి మధ్య రోజు రోజు దూరాన్ని పెంచివేశాయి.

పర్షియన్ కేవలం పర్షియా దేశభాష మాత్రమే కాదు; కొన్ని శతాబ్దాలపాటు అది అంతర్జాతీయ భాష. 19వ శతాబ్దిలో ఫ్రెంచి మొత్తం యూరప్‌కు సాంస్కృతిక భాషగా చెల్లింది. అప్పటిలో ఫ్రెంచి భాషా పరిజ్ఞానం లేని వ్యక్తి సంస్కృతిని బ్రిటన్, రష్యాల సహితంగా పెక్కు యూరోపియన్ దేశాలలో శంకించేవారు. ఒక్క శతాబ్దంపాటు కాక పెక్కు శతాబ్దాలపాటు పర్షియన్ మొత్తం పశ్చిమ ఆసియాకే సాంస్కృతిక భాష.

ముస్లిముల పరిపాలన కొనసాగిన పదివిమిది శతాబ్దాలలో మనదేశంలో కూడా పెక్కు ప్రాంతాలలో పర్షియన్ రాజభాష మాత్రమేకాదు; సాంస్కృతికభాష కూడా. అదిలో బ్రిటిష్‌వాడు వయితం పర్షియన్ భాషనే అధికార భాషగా వినియోగిస్తూ వచ్చాడు. వారన్ హేస్టింగ్స్ పర్షియన్ గ్రంథాంవ్రాతప్రతులను పెక్కింటిని సేకరించాడు; సర్ విలియం జోన్స్ తన ఇంగ్లీషు అనువాదం ద్వారా పర్షియన్ సాహిత్యం అందాలను, ఆకర్షణలను యూరప్ దృష్టికి తెచ్చాడు. మన విద్యాలయాలలో బోధనా భాషగా దేన్ని చేయాలన్న ప్రశ్న వచ్చినప్పుడు బ్రిటిష్‌వాడు సంస్కృతం, పర్షియన్ భాషలలో దేనివైపు మొగ్గవలెనో శేలక, అదిలో సంస్కృత విద్యాలయాలతోపాటు పర్షియన్ పాఠశాలలను ప్రారంభించాడు. ఆధునిక శాస్త్రాలతో, ఆధునికత భావాలతో భారతీయులకు పరిచయం కలిగించాలంటే ఇంగ్లీషునే బోధనాభాషగా చేసి తీరాలని రాజా రామమోహన్‌రాయ్, మరికొందరు ప్రముఖుల తీవ్రాందోళన జరిపిన తర్వాతనే బ్రిటిష్‌వాడు అందుకు సమ్మతించలేదు. మాటలో మాటగా ఇక్కడ చెప్పవలసిన మరొక విషయం: అప్పటికో హిందూ సంఘ నాయకుడు వయితం పర్షియన్‌లో వందితులే. ఈ సంప్రదాయం ఇటీవలి వరకు మిగిలింది. పండిట్ మోతీలాల్ నెహ్రూ, సర్ శేష్ బహదూర్ సప్రూ ప్రభృతులందరు పర్షియన్ భాషా పండితులు. విశేషించి, వారు పర్షియన్ కవితాప్రియులు. మన ఆంధ్ర ప్రముఖులలో ఇట్టివారు సర్ రఘుపతి వెంకటరత్నంనాయుడుగారు.

ఇంగ్లీషు భాష కవితకు, ఫ్రెంచి వ్యాసానికి, జర్మన్ తత్త్వశాస్త్రానికు, రష్యన్ నవలకు సాటి లేదనేవి కొందరి మతం. అమ్మి స్థూల సూత్రాలవలె ఇది కూడా అర్ధ సత్యమేకావచ్చు. "ఏ భాషా పాటవమైనా దాన్ని వినియోగించే వారి ప్రజ్ఞాప్రభావాలను బట్టే!"—ఈమాట నిజమేకావచ్చు. అయినా, ఒక్కొక్కభాష ఒక్కొక్క సాహిత్య ప్రక్రియకు కొంత ఎక్కువగా ఒదగడం కద్దు. ఉదాహరణకు, సంగీతానికి జెర్మనీ ఒదిగినంతగా తమిళం ఒదుగుకుందా? ఏమైనా ఒకటి మాత్రం నిశ్చయం. పశ్చిమ ఆసియా భాషలలో ఉత్తమోత్తమమైన కవిత పర్షియన్‌లోనే వచ్చింది.

సంస్కృత కవులలో కాళిదాసువలె, ఇంగ్లీషు కవులలో షేక్స్‌పియర్‌వలె పర్షియన్ కవులలో ప్రథమ గణ్యుడు షంసుద్దీన్ మహమ్మద్ షా హాఫిజ్. క్రీస్తుశకం పద్నాల్గవ శతాబ్దికి చెందిన హాఫిజ్ "లిరిక్"లో సిద్ధహస్తుడు. కాగా, ఇతర విధాలైన కవితా రూపాలలో సువిద్ధులైన ఫిర్దౌసీ, పర్షియన్ కవులు ఖయామీ, రూమీ, సాదీ, జామీలు. ఫిట్జెరాల్డ్ తర్జుమావల్ల ఉమర్ ఖయాం తక్కిన పర్షియన్ కవులకంటె—హాఫిజ్‌కంటె కూడా—ప్రపంచ ఖ్యాతి పొందినా ఆశ్చర్యపడ్డ పర్షియాలో వైజ్ఞానిక శాస్త్రవేత్తగా, ప్రత్యేకించి ఖగోళశాస్త్రజ్ఞుడుగా ఎక్కువ గౌరవిస్తారు.

పర్షియన్ కవులలో పెక్కుమంది భక్తకవులు. వారు సూఫీ తత్త్వాన్ని అభిమానించారు. ఈ సూఫీ తత్త్వం హిందువుల భక్తియోగానికి చాలా చేరువగా వుంటుంది. మన దేశానికి చెందిన భక్త కవులు, ప్రత్యేకించి శ్రీకృష్ణుని కీర్తించినవారు రాధను, యమునానదిని, బృందావనాన్ని, నీలి మేఘాలను, మురళిని, గోగణాన్ని కొన్ని ప్రధాన సంకేతాలుగా వినియోగించుకున్నట్టు, సూఫీకవులు ప్రేయసిని, ఉద్యానవనాన్ని, ద్రాక్షతీగను, పానపాత్రను తమ సంకేతాలు చేసుకున్నారు. మన భక్త కవులలో కొందరి విషయంలో వలె ఉమర్ ఖయాం, హాఫిజ్‌ల విషయంలో వారి ప్రేయసి, వారి పానపాత్ర కేవలం సంకేతాలేనా అని శంకించేవారు కొందరు లేకపోలేదు.

పర్షియన్ కవిత్వం మాధుర్యాన్ని ఒకసారి రుచిచూచిన తర్వాత కొందరికి మరి ఏకీడువించక పోవచ్చు. ఈవర్గానికి చెందినఒక ప్రముఖుడాక్టర్ హాదీహసన్. సైన్స్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ పర్షియన్ కవిత్వంపట్ల తనకున్న ప్రేమానురాగాల ప్రేరణపై ఈయన ఆ పదవిని విడిచిపెట్టి, పర్షియన్ కవిత్వాన్ని గురించి పరిశోధనలుచేయడానికి తిరిగి కేంబ్రిడ్జ యూనివర్సిటీకి వెళ్ళాడు. ఈ పరిశోధనలను జయప్రదంగా ముగించి, డాక్టర్ పట్టంపొంది, స్వదేశానికి తిరిగి వచ్చి, అలిఘర్ యూనివర్సిటీలో పర్షియన్ ప్రొఫెసర్‌గా జీవితాంతం వరకు పనిచేశాడు. ఇటీవలి కాలంలో మన దేశంలో పర్షియన్ భాష పట్ల, సాహిత్యం పట్ల ఆదరాభిమానాలను నిలబెట్టడానికి ఈయనను మించి సేవ చేసిన వారు లేరు.

డాక్టర్ హసన్ 81 మంది పర్షియన్ కవుల రచనల నుంచి కొన్ని అందాలను ఇంగ్లీషులోకి అనువాదం చేసి, ఒక కవితా సంకలనాన్ని సిద్ధం చేశాడు. ఇక్కడ "పర్షియన్ కవులు" అనడం కంటె "పర్షియన్ భాషలో రచించిన" అనడమే ఎక్కువ సమంజసం. డాక్టర్ హసన్ సంకలనంలో జన్మవల్ల పర్షియాదేశస్థులు కాని వారి కవితా ఖండికలు కూడా కొన్ని వున్నాయి. మన దేశంలో పుట్టి, పెరిగిన అమీర్‌ఖుస్రు పర్షియన్ భాషలో ఒక గొప్పకవిగా పర్షియా చేతనే మన్నన లందుకున్నాడు. మొగల్ పాదుషాలలో జహాంగీర్, నూర్జహాన్, షాజహాన్, మొగల్ వంశీకులలో దారాషుకూ, జేబున్‌సాలు పర్షియన్‌లో కొద్దిగానో, గొప్పగానో కవితలు వ్రాసినవారే.

పర్షియన్ భాషలో మాకు ప్రవేశం లేనందున డాక్టర్ హసన్ తర్జుమా మూలానికి ఎంతవరకు న్యాయంచేస్తున్నదో మేము చెప్పలేము. కాని, ఈ సంకలనానికి పీఠిక వ్రాసిన మన వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఈ అనువాదం ఉత్తమంగా కొనసాగినట్టు పేర్కొంటున్నారు. పర్షియన్ కవిత్వంతో పరిచయం కలిగించుకొనగోరేవారికి ఈనంపుట ఒక మహదవకాశాన్ని సమకూర్చుతున్నది ఇది 223 పుటల సంపుటమైనా, దీన్ని మనోహరంగా ముద్రించినా, దీని ధరను నాణ్యగు రూపాయణ్ణరగానే నేషనల్ బుక్ ట్రస్టు వారు నిర్ణయించడం బహుశా దీనికి బహుళ ప్రచారాన్ని అభిలషించే కావచ్చు. కవిత్రప్రియులకు, రసజ్ఞ హృదయులకు షడ్రసోపేతమైన విందు భోజనాన్ని ఈ సంపుటి ఏర్పయంగా కూర్చగలదు.

A Golden Treasury of Persian Poetry by Hadi-Hasan. Publications Division, Delhi-6. Price : Rs. 4/-

భూటాన్ స్వాతంత్ర్యంపై చైనా కబంధహస్తం: మావో "అరచెయ్యి-ఐదు వేళ్లు" సిద్ధాంతం

శ్రీ కాత్యాయన

భూటాన్ విషయంలో చైనా విస్తరణవాదం మరొకసారి ప్రేరణలు వేస్తున్నది. టిబెట్‌ను గొడ్డలికావడుతూ ముందు భూటాన్‌లోకి చొరబడ్డాడు. ఆ తర్వాత చైనీస్ సైనికులు భూటాన్ సరిహద్దులలో ప్రవేశించారు. వీరు దోక్లాన్ ప్రాంతంలో దొరకుతున్నారు. ఇది సించెల్ లాకు దక్షిణంగా వున్నది. ఈ సిచెల్ లా కనుమను మీలోయను భూటాన్ భూభాగం నుంచి వేరుచేస్తున్నది.

అంటే ఇండియాతో మరొక వివాదానికి చైనా సిద్ధపడుతున్నదన్నమాట. మరొక కనుమను సైనికంగా అదిఆక్రమించుకొన్నదన్నమాట. భౌగోళికంగా ఈ స్థావరం చైనాకు వత్కగా వుపకరిస్తుంది.

అరచెయ్యి అయిదువేళ్లు

టిబెట్‌పైన చైనా వారు తమ సైనిక పరిస్థితిని పటిష్ఠంచేసుకున్నకొద్దీ భూటాన్‌పై వారి ఒత్తిడికూడా అధికమైనది. కొంతకాలంక్రితం మావో "అరచెయ్యి-అయిదు వేళ్ళు" అన్న సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఈ సిద్ధాంతం ప్రకారం టిబెట్, దాని ప్రక్కనున్న రాజ్యాలు చైనాకు చెయ్యి వంటివి. అవి చైనాదాటి అరబ్బాయిపైన వున్నటివి టిబెట్ అరచెయ్యి; మిగిలిన అయిదు వేళ్ళు — లడఖ్, నేపాల్, సిక్కిం, భూటాన్, నీఫా. ఇప్పుడు "అరచెయ్యి" అయన చేతిలోనే వున్నది కనక, మిగిలిన అయిదువేళ్ళు వంపాటిందడానికి తాపత్రయపడుతున్నారు.

కేవలం జాతీయ స్వార్థదృష్టితో 1959లో మావో ప్రతిపాదించిన ఈ సిద్ధాంతం ఒక అంతర్జాతీయ సమస్యగా తయారైనది ఆ సంవత్సరం ప్రకటించిన ఒక చైనీస్ చిత్రపటంలో వాయువ్య భూటాన్‌లో కొన్ని భాగాలు తమవిగా చైనావారు చూపించారు. ఇదుకు అప్పుడే ఇండియా ప్రభుత్వం అసమ్మతి తెలపగా, తమకు పూర్వంవున్న రాంగ్ కైషేక్ ప్రభుత్వం ఆ చిత్రపటాన్ని తయారుచేసిందని చైనా కమ్యూనిస్టు ప్రభుత్వం తప్పించుకున్నది.

చౌకు నెహ్రూ లేఖ

చైనా కమ్యూనిస్టు ప్రభుత్వం ఈ కుటిలత్వం వల్లనిచ్చిన తర్వాతకూడా భూటాన్‌లో పెద్ద పెద్ద భూభాగాలు తమవేనని చూపిస్తున్న చిత్రపటాలను చైనావారు ప్రచురించడం ప్రారంభించారు. అందువల్ల 1958లో శ్రీ నెహ్రూ ఈ విషయమై చౌఎన్-లైకి వ్రాశాడు. నెహ్రూ లేఖలో పేర్కొన్న విషయాన్నింటికీ చౌ ప్రత్యుత్తరమిచ్చాడు గాని భూటాన్ విషయం మాత్రం ఆయన ప్రస్తావించలేదు. మూడు నెలల తర్వాత—1959 మార్చిలో—చౌఎన్-లైకి శ్రీ నెహ్రూ తిరిగి లేఖ వ్రాశాడు. కాని ఫలితం లేకపోయింది.

ఈలోగా టిబెట్‌లో తిరుగుబాటు బయలుదేరింది. దాన్ని అణచివేయడానికి చైనీస్ సైనికులు భూటాన్ సరిహద్దులోకి చేరారు. చైనీస్ కాలక్రమంగా టిబ్బోగ్రామ్ నుంచి వెలువడిన వేడిబుగ్గల సోగ్గా, భూటాన్ రాజు హుటా హుటిని ఢిల్లీవచ్చి, మన సహాయాన్ని అర్థించాడు. చైనా దాడిచేస్తే, సహాయం చేయగలమని భారత ప్రభుత్వం మంచి భూటాన్ రాజు లిఖితపూర్వకమైన హామీని పొందాడు కూడా. ఆ తర్వాత టిబెట్‌లోని భూటాన్ అధికారులను చైనీస్ అధికారులు నిర్బంధించి, బెదిరించారు. కొన్ని భూటాన్ స్థావరాలను కూడా అప్పట్లో చైనీయులు ఆక్రమించుకున్నారు. అయితే, ఈ స్థావరాలు చాలా చిన్నవి. వీటిపై సంఘర్షణకు దిగడం వాంఛనీయం కాదని ఇండియా, భూటాన్‌లు భావించాయి.

ఆ తర్వాత చైనా ధోరణి మారింది. అంతకుపూర్వం మార్చిలో అదు నెలక్రితం—నెహ్రూ వ్రాసిన లేఖకు చౌఎన్-లై సమాధానం వ్రాశాడు. భూటాన్ తరపున వ్యవహరించడానికి ఇండియాకు ఏమీ అధికారం కలదని ఈ లేఖలో ప్రశ్నించడం జరిగింది కూడా. ఇండియా నుంచి భూటాన్, సిక్కింలను వేరు చేయడానికి చైనా చేసే ప్రయత్నానికిది ప్రారంభం. అప్పటినుంచి భూటాన్‌ను బుట్టలో పెట్టడానికి చైనా ప్రయత్నం ప్రారంభించింది. భూటాన్‌కు అర్థిక సహాయం చేస్తానంటూ ఆశజూపెట్టింది.

భూటాన్‌లో ఇండియా సైనికులు లేరు. కాకపోతే, అక్కడ ఒక సైనిక శిక్షణ ప్రతినిధివర్గం మాత్రం వున్నది. 1949 ఆగస్టులో భూటాన్, ఇండియాల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం తన విదేశాంగ వ్యవహారాలను ఇండియా చూడడానికి భూటాన్ అంగీకరించింది. ఇండియాతో మిత్రత్వానికి భంగంలేని పరిస్థితులలో అయుధాలను, మందుగుండు సామగ్రిని, యంత్రాలను భూటాన్ దిగుమతి చేసుకొనవచ్చునని కూడా ఈ ఒప్పందంలో అంగీకరించబడింది. కాగా, ఈహిమాలయ పర్వత రాజ్యం రక్షణబాధ్యత ఇండియాదేనని స్పష్టమైనది. ఈ విషయాన్ని 1959 లో నెహ్రూ ప్రకటించాడు. ఈ ప్రకటనను ప్రధాని ఇందిరా గాంధీ కూడా పునరుద్ఘాటించారు.

భూటాన్ భీతి

ఇండియా ప్రధానులు ఏమి ప్రకటనలు చేసినప్పటికీ, భూటాన్‌కు ఆందోళన వుండడం సహజమే. ఎందువల్లనంటే 1962 లో చైనా సైన్యాలదాడికి ఇండియా సైనికులు చేసిన చెనుకంజ భూటాన్‌పై తన ప్రభావాన్ని ప్రసరించింది. కిందటి సంవత్సరం పాకిస్తాన్ ఇండియాపై యుద్ధాక్రమణ జరిపినప్పుడు, చైనా పాకిస్తాన్‌కు సహాయంగా ఇండియాకు అల్టిమేటం ఇవ్వడం జరిగింది. అప్పుడు భూటాన్ ఇండియా నుంచి, ఇండియా ఉపద్రవంతో మరొక విదేశం నుంచి ఆయుధాలను దిగుమతి చేసుకొనడానికి ప్రయత్నించింది. కాని ఈ ప్రయత్నాలు ఫలించలేదు.

ఇండియాకే ఆయుధాల లోటు వున్నందువల్ల తమకు కావలసిన ఆయుధాలు లభించలేదని భూటాన్ ప్రధాని జిగ్మే దోర్జీ అప్పట్లో ఫిర్యాదు చేశాడు. అందువల్ల, తమ దేశానికి ఇండియా దృష్టిలో రెండవ స్థానం లభించగలదన్న అభిప్రాయం భూటాన్‌కు కలిగిందన్నమాట.

ఇది భూటాన్‌కు రెండు ప్రశ్నలను లేవనెత్తిస్తున్నది. ఇండియాకు తనపట్ల ఎంత పక్షపాతం వున్నప్పటికీ, తనను రక్షించగల స్థితిలో అది వున్నదా? రెండవది-భూటాన్ ప్రయోజనాలను రక్షించడానికి ఇండియా తన సర్వస్వాన్ని త్యాగం చేయడానికి సిద్ధపడగలదా?

ఇండియా అనుమతితో, సమితిలో సభ్యత్వానికి తాము ప్రయత్నించాలని భూటాన్‌కు "సోంగ్దూ" (సలహా సంఘం) ఇటీవల తీర్మానించడం జరిగింది.

ఈ విషయాన్ని మొన్న ఏప్రిల్‌లో ఢిల్లీ వచ్చినప్పుడు భూటాన్ రాజు ప్రస్తావించాడు. భూటాన్ కోరినప్పుడు సమితిలో దాని సభ్యత్వానికి ప్రయత్నించగలనని ప్రధాని ఇందిరాగాంధి అయనకు తిరిగి లిఖితపూర్వకమైన వాగ్దానం చేయడం జరిగింది.

అయితే, భూటాన్ సురక్షితంగా వుండడానికి ఇండియాకుగల బాధ్యత దీనివల్ల తగ్గడం లేదు. ఇండియా తనకు అవసరమైన రక్షణ యివ్వలేదేమోనన్న భయంవల్లనే భూటాన్ సమితి సభ్యత్వాన్ని కోరింది. ఇంతటితో తన బాధ్యత తీరిపోయిందని ఢిల్లీ చేతులు కడుక్కుని కూర్చోకూడదు. తనపై దాడి జరిగితే ఢిల్లీ ఎలా ప్రతిఘటించగలదో భూటాన్‌పై దాడి జరిగిన అంత తీవ్రతతోను ప్రతిఘటించగలదన్న భావాన్ని-విశ్వాసాన్ని-అదేశ వాసులకు కలిగించడం మన కర్తవ్యం.

వార్తల లోని వ్యక్తి
శ్రీ వి. కె. కృష్ణమీనన్

గత జనరల్ ఎన్నికలలో ఉత్తర బొంబాయి పార్లమెంటరీ నియోజక వర్గంనుంచి ఆదార్స కృపలానీపై అఖండ విజయం సాధించిన శ్రీ వెంగలిల్ కృష్ణ కృష్ణమీనన్‌కు ఈసారి టిక్కెట్టు యివ్వడానికి బొంబాయి నగర్ కాంగ్రెస్ సంఘం విరాకరించడం కేవలం రాజకీయాల ప్రభావమే తప్ప అన్యం కాదనడం నిస్సందేహం.

జీవితంలో అధికభాగాన్ని లండన్‌లోను, లండన్‌లోకూడా అత్యధిక భాగాన్ని అక్కడి ఇండియా లీగ్ అధ్యక్షుడుగను గడిపిన శ్రీ కృష్ణమీనన్ ఇండియాకు తిరిగి రావడమేమి, ఇక్కడి రాజకీయ రంగంలో ప్రవేశించడమేమి కేవలం శ్రీ నెహ్రూ ప్రోద్బలంపైనే. మరి, ఇప్పుడు ఆయనకు బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం కాంగ్రెస్ టిక్కెట్టును విరాకరించడం శ్రీ నెహ్రూ లేని లోపమేనని చెప్పాలి.

శ్రీ కృష్ణమీనన్ వ్యక్తిత్వం బహుచిత్రమైనట్టిది. ఆయనను ప్రధానంగా శేమించేవారు ఎందరున్నారో, తీవ్రంగా స్వేషించేవారు సయితం అంతేమంది వున్నారు. రాజకీయరంగంలో ఆయన తీవ్రవాది. అభ్యుదయవాది. మితవాదుల దృష్టికి ఆయన కమ్యూనిస్టుగా కనిపించడంలో ఆశ్చర్యంలేదు. అందువల్లనే, కాంగ్రెసు లోనేమికవాదులైనవారు ఆయనను ప్రవృత్తి కమ్యూనిస్టు అని అరిచోసుకుంటారు.

1956 లో తుఱిపుపై ఆంగ్లో-ఫ్రెంచి దాడిచేసినప్పుడు రంగంలోకి తెలుపుచేసిన కృష్ణమీనన్ అదే సంవత్సరంలో హంగరీ తిరుగుబాటును దారుణంగా అణచివేసిన రష్యాను విమర్శించడానికి వెనుకాడడంఆయనవిమర్శకులకు "మంచిమేత"ను నప్పగించి చేసింది. ఇదేప్రశ్నను న్యూయార్క్ విమానాశ్రయంలో తనను అరెస్టుచేసిన అమెరికన్ పోలీసులపై ఆయన తనచేత కర్రను ఝుళిపించడం అమెరికన్‌లకు కూడా ఆయనపట్ల, ఆయన రాజకీయాలపట్ల మరింత అనుమానం కలిగించడానికి కారణమైనది.

శ్రీ మీనన్‌లో భావావేశం, దాపిమెంటలే సహజంగా వుండే చిరాకు కొంచెం హెచ్చు మోతాదులోనే వుంటాయి. వాటిని ఆయన ప్రత్యర్థులు అహంకారంకింద కూడా జమకడతారు.

స్వదేశ, విదేశాలలో ఆయన పలికే రాజకీయపేత్త అపార్థం చేసుకోవడమేలేదనడం అత్యుక్తి కానేరదు గోవాపై ఇండియా పోలీసు చర్య తీసుకున్నప్పుడు సమితిలో అమెరికా ప్రతినిధి శ్రీ స్టీవెన్సన్‌తో చెలరేగిన వాగ్యుద్ధంలో శ్రీ మీనన్ అమెరికా చరిత్రనే ఉమ్మేశాడు. ఆ చెబ్బతో శ్రీ మీనన్ అమెరికన్ లకు కొరకరాని కొయ్య అయినాడు. ఆయన రాజకీయ ప్రాబల్యాన్ని తగ్గించి ఇండియాపై తీవ్రమైన ఒత్తిడి తీసుకువాలనట్టు ప్రతీతి.

లండన్‌లో ఇండియా లీగ్ అధ్యక్షుడుగా వున్నా, సమితిలో ఇండియా ప్రతినిధిగా వున్నా, లండన్‌లో ఇండియా హైకమిషనర్‌గా వున్నా, ఇండియా ప్రభుత్వంలో మంత్రిగావున్నా, కేవలం ఎమ్. పి. గానే వున్నా ఆయన చెప్పేది, చేసేది కూడా నిదానప్రదానంగానే తయారైనాయి. ఆయన ఏమి మాట్లాడినా అనామకంగానో, అప్రధానంగానో వుండిపోయేది. శ్రీ మీనన్ నిర్మొహమాటి. మనస్సులో వున్నది నిండ ప్రద్దంకొట్టినట్టు చెబుతాడు. ఇ

వియత్నాంపై హానోయ్ చతుస్సూత్ర పథకానికి రష్యా సమర్థన

యుద్ధాన్ని విస్తరింపజేసినంతకాలం తమతో సత్సంబంధాలు సాధ్యంకావని వాషింగ్టన్‌కు క్రెమ్లిన్ హెచ్చరిక

చైనా ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి అమెరికాకే సహాయకారిగా వున్నదని మాస్కో సభలో పునరుద్ఘాటన

మాస్కో, నవంబర్ 7—

వియత్నాం యుద్ధాన్ని అమెరికా ప్రజ్వలింపచేసినంతకాలం కమ్యూనిస్టు రాజ్యకూటంతో సంబంధాలను అభివృద్ధిపరచుకొనడానికి అమెరికా చేసిన ప్రతిపాదనలు నిష్ఫలమైనవని నిన్న క్రెమ్లిన్ వ్యాఖ్యానించింది.

వియత్నాం పరిస్థితానికి హానోయ్ మూడించిన చతుస్సూత్ర ప్రణాళికను, విక్టర్ కాంగ్ ప్రతిపాదించిన పంతమూత్ర పథకాన్ని బహిరవరణంలో రష్యా పైఖరి మార్పు చెందలేదని సోవియెట్ ప్రతినిధి ఒకరు విశదంచేశారు.

రష్యన్ విప్లవం 49 వ వార్షికోత్సవం సందర్భంలో క్రెమ్లిన్‌లో జరిగిన బ్రహ్మాండమైన పరేడ్‌లో పోలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్వీద్ పెల్షె ప్రసంగిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు.

ఉత్తర వియత్నాంకు అనుకూలంగా ఇతర కమ్యూనిస్టు దేశాలతోటిని సంయుక్త కార్యక్రమ తీసికొనడానికి విరాజరించడంద్వారా అమెరికాకు పికింగ్ కోర్చుకున్నదన్న క్రెమ్లిన్ ఆరోపణను శ్రీ పెల్షె పునరుద్ఘాటించగా, సువిశాలమైన పరామర్శంతరంగా చైనీస్ దౌత్య ప్రతినిధి నిష్క్రమించారు.

పంచవర్షాయనుసారంగా పార్టీ విధానంపై వార్షిక సమీక్షచేస్తూ కదలిన అయిదువారాలలోపల హానోయ్ చతుస్సూత్ర ప్రణాళికను సమర్థించిన మొదటి క్రెమ్లిన్ నాయకుడు శ్రీ పెల్షె.

మూడు అమెరికన్ పర్యవేక్షణ విమానాల కూల్చివేత

టోక్యో, నవంబర్ 7 — వైమానికులు లేని మూడు అమెరికన్ పర్యవేక్షణ విమానాలను విన్న ఉత్తర వియత్నామ్‌పై కూల్చివేసినట్లు హానోయ్ రేడియో ప్రకటించింది.

దక్షిణ వియత్నాంలో రెండు హెలికాప్టర్ల నిధ్వంసం

సైగాన్, నవంబరు 7 — దక్షిణ వియత్నాంలో విన్న రెండు అమెరికన్ హెలికాప్టర్లు కూల్చివేయబడినవని, ఎనమంయుగురు మరణించారని, అయిదుగురు గాయపడ్డారని అమెరికా సైనిక ప్రతినిధి చెప్పాడు.

సైగాన్ రాష్ట్రంలోని ఒక విమానం కూల్చివేయబడింది. ఆ ప్రాంతంలో అమెరికన్ సేనలకు, వియత్కాంగ్‌లకు పోరాటం జరిగింది.

హానోయ్ వైఖరిలో మార్పులేదట

శాంతి చర్చలవల్ల ఉత్తర వియత్నాం అవక్తి చూపుతున్న సూచనలు ఏవీ కానవడంలేదు.

"పొగలు దట్టంగా క్రమ్మివేశాయి. కాని విన్న కానరావడంలేదు" అని అమెరికా ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించారు.

ఎవరో ఒకరి మధ్యవర్తిత్వారా సంప్రతింపులు జరగగలవని తూర్పుయూరోపియన్ రాజధాని నగరంలో జరుగుతున్న ఊహాగానంపై ఆయన ఈ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

యుద్ధాన్ని సమాప్తిచేయడానికి మక్కువచూపడంవల్ల హానోయ్ ఏమాత్రం శ్రద్ధ వహించడంలేదని ఇతర దౌత్య వర్గాలు తెల్పుతున్నాయి.

మంగళవారంనాడు జరగనున్న అమెరికా కాంగ్రెసు ఎన్నికల ఫలితాలకోసం ఉత్తర వియత్నాం నాయకులు మిక్కిలి ఆసక్తితో నిరీక్షిస్తున్నట్లు ఇక్కడనుంచి వార్తలు తెల్పుతున్నాయి.

వియత్నాంపై జాన్సన్ ప్రభుత్వ విధానాలను ఎన్నికలలో అమెరికన్ ప్రజలు తిరస్కరించగలరని హానోయ్ ఆశిస్తున్నట్లు కొన్ని వర్గాలు సూచించాయి.

సైనిక విజయాన్ని, రాజకీయ ప్రయోజనాన్ని సాధించలేనన్నవిషయాన్ని కమ్యూనిస్టులు గుర్తించేవరకు ఉత్తర వియత్నాంపై సైనికంగా ఒత్తిడిని అధికతరం చేయడం అమెరికా ప్రభుత్వ విధానంగా కనిపిస్తున్నది.

రెండు మిగ్ విమానాల కూల్చివేత

సైగాన్, నవంబర్ 7 — హానోయ్ వాయవ్యంగా సుమారు వంద మైళ్ళ దూరంలో మొన్న జరిగిన విమాన యుద్ధంలో అమెరికా ఫాంటమ్ జెట్ ఫైటర్లు రెండు సోవియెట్ నిర్మితమైన మిగ్-21 జెట్ విమానాలను కూల్చివేసినట్లు నిన్న ఇక్కడ అమెరికా సైనిక ప్రతినిధి చెప్పారు.

ఉత్తర వియత్నాం కోల్పోయిన విమానాల సంఖ్య ఈ రెండింటికి 25కు పెరిగిందని, వాటిలో ఆరు మిగ్-21 విమానాలేనని ఆయన చెప్పారు.

కంబోడియన్ పరిహద్దు సమీపాన పెనిన్ నగరానికి చుట్టూ నిన్న రెండుమందుగుండు సంఘర్షణలు జరిగాయి.

శుక్ర, శనివారాలలో జరిగిన పోరాటాలలో 157 మంది గెరిల్లాలు మరణించినట్లు అమెరికాకు స్వల్పమైన నష్టాలు కలిగినట్లు అమెరికన్ అధికారులు చెప్పారు.

న్యూయార్క్‌లో అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు

న్యూయార్క్, నవంబర్ 7— విశ్వ ఇక్కడ జరిగిన అమెరికన్ వియత్నాం విధాన వ్యతిరేక ప్రదర్శనలు సభ వియత్నాంలో మారణహోమం జరుపుతున్నందుకు ప్రెసిడెంట్ జాన్సన్‌పై బందోబస్తు ఏర్పాటు జరపాలని డిమాండ్ చేసింది.

హోచిమిన్‌కు అమెరికన్ల సానుభూతి లేఖలు

హానోయ్, నవంబర్ 7— పెక్కుమంది అమెరికన్ పౌరులు వియత్నాం ప్రజలపట్ల సానుభూతి వ్యక్తపరుస్తూ ఉత్తర వియత్నాం ప్రెసిడెంట్ హోచిమిన్‌కు లేఖలు వ్రాశారు.

అరటితోటపై సంగీత ప్రభావం

సిడ్నీ, నవంబర్ 7 — సంగీతం ద్వారా దృఢమైన, శ్రేష్ఠమైన అరటిపండ్లను పండించడానికి న్యూసౌత్‌వేల్స్ కర్షకుడొకడు కృషి చేస్తున్నాడు.

శ్రీ టెడ్‌హామ్ అను ఒక రైతుకు కన్‌హార్బర్ వద్ద పొలం వుంది. దానిలో అయన అరటితోట వేశాడు. తమ తోటకు సంగీతాన్ని వినిపించడానికి శ్రీ హామ్, అయన కుమారుడు స్పీకర్లను ఏర్పాటు చేశాడు. వారు ఆర్కెస్ట్రాలో నిరంతరం ఒకే స్వరాన్ని ప్రసారం చేస్తున్నారు.

మనుష్యులకు ఆ గానం శ్రావ్యంగా వుండక పోవచ్చు. కాని అరటి తోటకు మాత్రం అది మధురంగానే వున్నదట.

పదిహేను మాసాలపాటు అనవరతం తాము అరటి తోటకు సంగీతాన్ని వినిపిస్తే అత్యుత్తమమైన పండు లభించిందని ఆ రైతు, అయన కుమారుడు మురిసిపోతున్నారు.

ఆ భూమి ఎంత ఎరువు వేసినా ఇవ్వనంత దిగుబడిని సాధించగలిగినట్లు భూసార నిపుణుడు కూడా చెప్పాడు. తనతోట బంగాళదుంప పండడం సంగీతం మహిమయే అనిహామ్ గర్వంగా నిర్వచిస్తున్నాడు.

"శాంతి సంస్థాపనకు నిర్విరామంగా కృషి"

సోవియెట్ నాయకులకు జాన్సన్ హామీ

విప్లవవార్షికోత్సవానికి అమెరికా అధ్యక్షుని సందేశం

మాస్కో, నవంబరు 7—

నిజమైన ప్రపంచ శాంతిస్థాపనకు తాను నిర్విరామ కృషి జరపగలనని అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ బోల్షివిక్ విప్లవ వార్షికోత్సవం సందర్భంలో సోవియెట్ ప్రెసిడెంట్ నికొలాయ్ పడ్‌గోర్నీకు కొక సందేశం పంపుతూ హామీ ఇచ్చారు.

ప్రెసిడెంట్ జాన్సన్ తన సందేశంలో సోవియెట్ రాష్ట్రాధినేతకి, ప్రజలకు తన శుభాకాంక్షలు తెలియచేశారు.

హోచిమిన్ అభినందనలు

రష్యా అక్టోబర్ విప్లవ వార్షికోత్సవం సందర్భంలో ఉత్తరవియత్నామ్ ప్రెసిడెంట్ హోచిమిన్ విన్న సోవియెట్ నాయకత్వానికి ఒక టెలిగ్రాం పంపుతూ వియత్నామ్ ప్రజలకు రష్యా అమితమైన సహాయం చేస్తున్నందుకు కృతజ్ఞతాభివందనలు తెలిపాడు.

సోవియెట్ యూనియన్ మహాధ్యక్షుడితో అందజేస్తున్న ఆశేష సహాయం వియత్నాం ప్రజలకు అత్యంత శ్రేయోదాయకమైనదని అయన ప్రశంసించాడు.

చైనా శుభాకాంక్షలు

టోక్యో, నవంబర్ 7— బోల్షివిక్ విప్లవం సందర్భంలో సోవియెట్ ప్రజలకు చైనా తన శుభాకాంక్షలను తెలియజేసింది. చైనా తన సందేశంలో సోవియెట్ నాయకత్వాన్ని గురించి ప్రస్తావించలేదు.

ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థుల సమ్మె విరమణ

ముఖ్యమంత్రి హామీ దృష్ట్యా క్లాసులకు హాజరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 7—

పదిరోజుల సమ్మె తరువాత ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు, జంటనగరాలలోని ఇతర కళాశాలల విద్యార్థులు నేడు క్లాసులకు హాజరయ్యారు.

యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తిని కాపాడాలని కోరుతూ అధ్యాపకులు చేస్తున్న ఆందోళనకు బలపరుస్తూ విద్యార్థులు కూడా ఈ సమ్మెను సాగించారు.

యూనివర్సిటీలో విద్యార్థుల హాజరు మాత్రం స్వల్పంగానే వున్నది.

సమ్మెను విరమించాలని యూనివర్సిటీ విద్యార్థి సంఘం చాలా ప్రాధేయపడినప్పటికీ విద్యార్థులు కొంత దీపావళి పండుగ దృష్ట్యా కొందరు విద్యార్థులు స్వగ్రామాలకు వెళ్ళినందువల్ల మరికొంత హాజరు తక్కువగా వుండడానికి కారణమట.

విద్యా విషయాలలో కొఠారి కమిషన్ సూచనలను అమలుపరుస్తామని ముఖ్యమంత్రి యిచ్చిన హామీని పురస్కరించుకొని విద్యార్థులు సమ్మెను విరమించారు. ఇక అధ్యాపకుల ఒక నిర్ణయం తీసుకోవలసి వున్నది. అధ్యాపకులు కాలేజీలకు వచ్చి, తాము వచ్చినట్లు సంతకాలు మాత్రం చేస్తున్నారు. కాని పాఠాలు మాత్రం చెప్పడం లేదు.

ఎన్. జి. ఓలు, వాల్టన తరగతి ఉద్యోగులు కూడా నేడు తమ పనిలో ప్రవేశించారు.

పదిరోజుల పాటు విద్యార్థులచే గృహనిర్బంధంలో వుంచబడిన రిజిస్ట్రార్ శ్రీ దేశ్‌పాండే కూడా నేటి ఉదయం అధికారుల వద్దకు.

ప్రస్తుత ఆందోళనను కొనసాగించాలా? లేక విరమించాలా? అనే విషయాన్ని నిర్ణయించడానికి నేటి సాయంత్రం అధ్యాపకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

తొలి వార్తలు

హైదరాబాద్, నవంబరు 7— పదిరోజులుగా సాగిస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల సమ్మెను విరమించినట్లు గత అర్ధరాత్రి తత్వ యూనివర్సిటీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావు ఒక పత్రికా ప్రకటన చేశారు.

సోమవారం నుంచి క్లాసులకు హాజరు కావలసినదిగా హైదరాబాద్, ఇతర జిల్లాలలోని విద్యార్థులందరకు తాను విజ్ఞప్తిచేసినట్లు ఆయన చెప్పారు.

శ్రీ వెంకటేశ్వరరావు విన్న ముఖ్యమంత్రిని కలుసుకొన్న తర్వాత సమ్మె విరమణకు నిర్ణయం జరిగింది.

కొత్తవైస్ చాన్సలర్ నియామకం జరిగిన తర్వాత అక్టోబరు 28 వ తేదీ నుంచి వీరు సమ్మెచేస్తున్నారు.

యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తి వుండాలని, ప్రస్తుతపు వైస్-చాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి అయిదేళ్ళ కాలపరిమితి పూర్తిఅయ్యేంతవరకు వుండాలని కోరుతూ సమ్మెచేస్తున్న అధ్యాపకులతోపాటు విద్యార్థులు కూడా సమ్మెలో పాల్గొన్నారు.

విద్యార్థులు, అధ్యాపకుల ప్రతినిధులు, విద్యాశాఖాధికారులు, ప్రముఖ విద్యావేత్తల సమావేశాన్ని త్వరలో ఏర్పాటుచేసి, కొఠారి కమిషన్ నివేదికలో వివరించిన సూచనల మేరకు యూనివర్సిటీ విద్యావిధానంపై చర్చలు జరపడానికి ముఖ్యమంత్రి అంగీకరించినట్లు శ్రీ వెంకటేశ్వరరావు వెల్లడించారు.

ఉన్నత విద్యాప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశ్యంతో యూనివర్సిటీ పరిధులలో విద్యార్థులకు ప్రాతిపదిక మిత్వడానికి కూడా ముఖ్యమంత్రి అంగీకరించినట్లు ఆయన చెప్పారు.

సమ్మెకాలంలో విద్యార్థులపై మోపబడిన పోలీసు కేసులు నిన్నటివి ఉపసంహరించుకొనే విషయమై ముఖ్యమంత్రి సానుభూతితో పరిశీలించడానికి అంగీకరించినట్లు కూడా శ్రీ వెంకటేశ్వరరావు తెలియజేశారు.

విద్యార్థి నాయకులు నిర్మాట వైస్-చాన్సలర్ శ్రీ రెడ్డిని, ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకుల సంఘం అధ్యక్షుని కలుసుకొని తాము ముఖ్యమంత్రితో జరిపిన చర్చల సారాంశాన్ని వివరించినట్లు వైస్-చాన్సలర్ తృప్తిపడి వెంటనే సమ్మెను విరమించాలని విద్యార్థులను కోరినట్లు కూడా శ్రీ వెంకటేశ్వరరావు చెప్పారు.

(4 వ కాలం తరువాయి)

మూకఉమ్మడి రాజీనామాల సమస్యపై నిర్ణయం కూడా ఈ సమావేశంలో నిర్ణయించాలని వారు సూచించారు.

ఉస్మానియా ఫ్యాక్టరీ ఏర్పాటు విషయంలో ఢిల్లీలో తనను, ప్రధానికి మధ్య జరిగిన సంభాషణను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి బహిరంగ ప్రకటనద్వారా వెల్లడించాలని కూడా వారు కోరారు.

కాకతీయ సభ్యులు శ్రీయుతులు సింగరాజు శివరామకృష్ణయ్య, వి. విజయరామరాజు, వి. శ్రీరామమూర్తి గారలు ప్రకటనపై సంతకాలు చేశారు.

పార్లమెంటులో ప్రధానిప్రకటన అంధ్రులకు న్యాయమైన కోర్కెలకు తీవ్రమైన నిరాశను కలిగించింది. ఆ ప్రకటన ఆంధ్రులకు ద్రోహాన్ని ప్రత్యక్షంగా జరిపినట్లయిందని వారు వివరించారు.

మూడవ తరగతి ఉద్యోగులలో అసంతృప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 7— ప్రభుత్వోద్యోగులలో మూడింట ఒకవంతు తమ ఉద్యోగాలపై అసంతృప్తి కలిగివున్నారు. ఈ ఉద్యోగస్తులు ప్రధానంగా మూడవతరగతి వారు అవగా, క్లర్కులు, అసిస్టెంట్‌లని ఇటీవల జరిపిన సమాన సర్వేలో తేలింది. ప్రజలకో ఎక్కువ సంబంధం వుండే ప్రభుత్వశాఖలను ఒకటి ఎన్నుకొని ఈ సర్వే జరిపారు. (యు. ఎన్. ఐ.)

విజయవాడలో అచార్య రంగా జన్మదినోత్సవం

విజయవాడ, నవంబరు 7 — అచార్య రంగా జన్మదినోత్సవం సందర్భంలో నేడు విజయవాడలోని ఆయన కాంస్య విగ్రహానికి శ్రీ మహమ్మద్ యూసిన్ నాయకత్వాన పెక్కుమంది కార్యకర్తలు పూలమాలలు వేశారు.

రూ. 10 లకే రేడియో

బేటరీ పెట్టితో పని చేసే ట్రాన్సిస్టర్ రేడియో, అన్ని భాగాలకూ గ్యారంటీ

గతంలో పేపాతయారీ. ప్రస్తుతంలో స్థానికంగా అన్ని ప్రదేశాలనుంచి సంగీతం, వార్తలు వినవచ్చు. మా కొత్త పథకం ప్రకారం రూ. 10 లకే ఈ ట్రాన్సిస్టర్‌ను మీదుపొందవచ్చు. పాకింగ్, పోస్టేజీ రూ. 2-50 అదనం. తోడుగేమ్ ఉచితం. వి.పి. పి. కాయండి. పథకానికి కొత్తగా కావ్యకేయబడును.

American Trading Agency
Durgiana (R-3) Amritsar

అజ్ఞాత నాగనాయకులతో చర్చలు — ప్రతిష్టంభన ఏర్పడలేదట

న్యూఢిల్లీ, నవంబర్ 7—

అజ్ఞాత నాగనాయకులతో ప్రభుత్వ సంభాషణలలో ప్రతిష్టంభన ఏర్పడలేదని విదేశాంగశాఖ స్టేట్‌మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు లోకసభలో చెప్పారు.

రెండు వారాలలో ఎవరూ సంభాషణలలో పాల్గొనలేదని ప్రకటించలేదని, దీనివల్ల సంభాషణలలో అభివృద్ధి వున్నట్టు అర్థమవుతుందని అయన అన్నారు.

సంభాషణలలో ప్రతిష్టంభన ఏర్పడినట్లు అజ్ఞాత నాగనాయకులు శ్రీ నవహాలో సుస్పష్టంచేసిన ప్రకటనపై కొంతమంది సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా అయన పై ప్రకటన చేశారు.

అజ్ఞాత నాగనాయకులతో జరిపిన తుది సంభాషణలపై ప్రభుత్వం త్వరలో పార్లమెంటులో ఒక ప్రకటన చేయగలదని అయన అన్నారు.

చర్చలు ముగిసిన వెంటనే అజ్ఞాత నాయకులు కలకత్తాలో ప్రకటించిన 14 అంశాల మెమొరాండాన్ని ఈ ప్రకటన వివరించగలదని శ్రీ డి. సి. శర్మకు మంత్రి తెలియచేశారు.

"అజ్ఞాత నాగనాయకులతో ప్రభుత్వం సంతకాలు సంప్రదింపులు జరుపుతుందా? దీనికి ఏమైనా కాలపరిమితి కలదా? ఈ చర్చలు రెండేళ్ళపాటు గడుస్తాయని నేను అనుకొంటున్నాను." అని శ్రీ డి. సి. శర్మ ప్రశ్నించగా శ్రీ దినేష్‌సింగ్ ఈ క్రింది సమాధానమిచ్చారు:

"ఈ చర్చలకు కాలపరిమితి నిర్ధారించడం సరైనదికాదు. ఇది కొనసాగుతూ వస్తుంది. కాలాంతరం మనము అరికట్టగలిగినప్పుడు, అందువల్లనే చర్చలు జరుపుతున్నాము. అజ్ఞాత నాగనాయకులతో చర్చలు స్నేహపూర్వకంగా సాగుతున్నాయి. నిర్మాణాత్మకంగా జరిగినవని మాత్రం చెప్పగలను. మనము చెబుతున్నదానికి బదులు ఒప్పందంగా కూడా అవి కుదురుతున్నాయి."

రెవరెండ్ మైకేల్ స్కాట్ ఇండియా విడిచి వెళ్ళడం సంభాషణలు సాఫీగా జరగడానికి తోడ్పడినవని తాను భావిస్తున్నట్లు అయన చెప్పారు.

పాకిస్తాన్‌లో నాగవిద్రోహులకు శిక్షణ

పాకిస్తాన్‌లో 2500 మందికి పైగా నాగవిద్రోహులు శిక్షణ పొందుతున్న మాట వాస్తవమేనా అని శ్రీ హన్స్‌దా ప్రశ్నించారు. ఇరుదేశాల యుద్ధవిరమణ ఒప్పందాన్ని డిసెంబర్ 15 వరకు పొడిగించడం వలనందిగా అజ్ఞాత నాగనాయకులు కోరిన మాట వాస్తవమేనా అని కూడా అయన ప్రశ్నించారు.

లోగడ జరిగిన సంభాషణలలో ఈ విషయాన్ని గురించి అజ్ఞాత నాగనాయకులతో ప్రస్తావించామని, అయితే ఈ వార్తలను వారు ఖండించారని మంత్రి సమాధానం చెప్పారు.

యుద్ధ విరమణకు కొంతమంది నాగ తిరుగుబాటు దారులు తమ సాయుధ శక్తిని నష్టం చేసుకొనడానికి ఉపయోగిస్తున్నారా? అని డాక్టర్ ఎల్. ఎం. సింఘ్వి ప్రశ్నించారు.

"నాగ విద్రోహులు తమసేనలను పటిష్టం చేసుకొనడానికి యత్నిస్తున్నట్లు తమకు అప్పుడప్పుడు వార్తలు అందుతున్నాయి.

మరోవైపున వారు పనుమ్యలను శాంతియుతంగా పరిష్కరించుకొనాలని విజ్ఞప్తి చేస్తున్నట్లుకూడా వార్తలు వస్తున్నాయి అని శ్రీ దినేష్‌సింగ్ సమాధానం చెప్పారు.

13 పరిశ్రమలకు లైసెన్సులు జారీ

న్యూఢిల్లీ, నవంబర్ 7— 1966 అక్టోబర్ 22 తో అంతమైన పక్షంలో పరిశ్రమల శాఖవారు 13 పరిశ్రమలను ప్రారంభించడానికి లైసెన్సులను జారీచేశారు.

ఈ పరిశ్రమలు: విద్యుత్ లాంపులు, జవుళి యంత్ర సామగ్రి, పారిశ్రామిక పరికరాలు, రసాయనిక ఎరువులు, బొగ్గుధూళి, కాగితం, ఇనుము, ఉక్కు ఉత్పత్తులు, భారీ రసాయనికాలు, ప్లాస్టిక్‌లు మొదలగునవి.

ఇరాక్, సూడాన్‌లకు వాణిజ్య ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, నవంబర్ 7 — సూడాన్, ఇరాక్‌లతో సంప్రదింపులకై వాణిజ్య యంత్రాంగ సంయుక్త కార్యదర్శి శ్రీ వి. కె. అహూజా నాయకత్వంలో వాణిజ్య ప్రతినిధి వర్గం బయలుదేరివెళ్ళింది. ఈ ప్రతినిధి వర్గంలోని మిగతా సభ్యులు ఆర్థిక యంత్రాంగ ఉపకార్యదర్శి కె. ఎన్. రావు జౌళి పరిశ్రమ కమిషన్ కార్యాలయ ప్రత్యేక సలహాదారు ఆర్. డి. షా ఉన్నారు.

ఆహారపరిస్థితిపై రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, నవంబర్ 7 — కొద్దిరోజులలో ఇక్కడ ఆహార పరిస్థితిని చర్చించడానికి రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరగగలదని తెలియస్తున్నది.

వెయ్యి తులాల బంగారం పట్టివేత

న్యూఢిల్లీ, నవంబర్ 7— బొంబాయి నుంచి ఇక్కడికి ఐ ఏ సి. విమానంలో వచ్చిన ఒక ప్రయాణీకుని వద్ద రు. రెండు లక్షల విలువచేసే బంగారం పట్టుబడినది. ఈ బంగారం వెయ్యి తులాలు.

ఇరాన్‌లో పాకిస్తాన్ విమాన స్థావరం లేదు'

లోకసభలో శ్రీ దినేష్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 7—

ఇరాన్‌లో వైమానిక స్థావరాన్ని నెలకొల్పుకొనడానికి పాకిస్తాన్‌కు ఎట్టి సౌకర్యాలు కల్పించడం జరగలేదని విదేశాంగశాఖ స్టేట్‌మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ త్రిదిబ్ కుమార్ చౌధురి, మరి 17 మంది సభ్యులు అడిగిన ప్రశ్నలకు శ్రీ దినేష్ సింగ్ సమాధానం చెబుతూ, వైమానిక స్థావరం నిర్వహణకు పాకిస్తాన్‌కు ఇరాన్ సౌకర్యాలు కల్పించినట్లు కొన్ని పత్రికలలో ప్రచురించిన వార్తలు తన దృష్టికి వచ్చినవని అన్నారు. పాకిస్తాన్ తరిగి ఇచ్చివేసిన 86 సేబర్ జెట్ విమానాలు స్థావరంలో ఇప్పటికీ పాకిస్తాన్ ఏరులోనే వున్నట్టు కూడా పత్రికలలో వార్తలు వెలువడినవి అయన చెప్పారు.

ఈ విషయమై భారత ప్రభుత్వం దర్యాప్తు జరపగా అట్టి ఏర్పాటు జరిగినట్టు తమకు సమాచారం అందలేదని అయన అన్నారు.

ఇండియాకు పనికి విరమణ లేఖకు ఇరాన్ నుంచి సమాధానమేదైనా వచ్చినదా అని శ్రీ ఎ. ప్రసాద్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా అట్టి లేఖను పంపడం జరగలేదని స్పష్టంచేశారు.

పాకిస్తాన్‌కు ఇరాన్ సేబర్ జెట్ విమానాలను అప్పగించేస్తున్న విషయాన్ని భారత ప్రభుత్వం అమెరికా దృష్టికి తీసుకొని వెళ్ళిందా? అని శ్రీ ఇంద్రజిత్ గుప్తా ప్రశ్నించగా, ఈ విషయంలో భారత ప్రభుత్వం తన ఆందోళనను అమెరికా ప్రభుత్వానికి తెలియజేసినట్టు మంత్రి సమాధానం చెప్పారు.

శ్రీ మధులిమాయే అడిగిన ప్రశ్నకు శ్రీ దినేష్‌సింగ్ ఈ క్రింది సమాధానం చెప్పారు:

"మూడవ దేశానికి ముందుగా తన అనుమతి లేకుండా విమానాలను విక్రయించరాదన్న షరతుపై పట్టుమ జర్మనీకి తెలియ విమానాలను పరపరాచేసిన విషయం ప్రభుత్వానికి తెలుసు. వాస్తవాలు ఏమైనప్పటికీ ఇరాన్‌పై వత్తిడి ఎక్కువ కావడంతో పాకిస్తాన్‌నుంచి విమానాలను తిరిగి పంపడం జరిగింది".

ఇండియాకు వ్యతిరేకంగా పాకిస్తాన్‌కు ఇరాన్ సహాయం చేయబోదని తమకు సమాచారం అందినదని ఇది హర్షించదగ్గ విషయమని శ్రీ హేమ్‌బారువా ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

ఏదైనా అట్టి సహాయం చేసినట్లు వస్తే దృష్టికి వచ్చిన పక్షంలో దాన్ని తిరిగి వారి దృష్టికి తీసుకొని వెళ్ళాలనుకూడా శ్రీ దినేష్‌సింగ్ చెప్పారు. (యు. ఎన్. ఐ)



పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ పరిస్థితి పరిణామ గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన ఖరీదు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీదు వ్రాయుతేదీ, వేళ వివరములున్నూ, మీ పరిస్థితి చిరునామాయున్నూ వెంటనే వ్రాసివంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్యగణితము మూలముగా మీము గుణించి, మీరు కార్డు వ్రాసివేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో పంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, శ్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాద్రవ్యలాభము మొదలగువానినిగురించి స్పష్టముగా మానవారిగా వ్రాసి రు. 1.25 న. పై. లకు మాత్రము వి.పి.గా పంపగలము. (వి.పి. ఛార్జీలు ప్రత్యేకం.) రుష్ట గ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన తోగట్టా మీకు తృప్తిగా లేనిపక్షమున వాపసుచేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEVDUTT SHASTRI, Raj Jyotishi
(A. J.V.) P. B. 86, JULLUNDUR CITY.

అనపర్తి గ్రామ పంచాయితీ

తూర్పుగోదావరి జిల్లా

టెండరు నోటీసు

ఈ దిగువ పనులు చేయుటకు నీడ్డు టెండర్లు 7.11.66 తేదీ సాయంత్రం 4 గం. లకు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం 4.30 గం. లకు తెరవబడును. డిపాజిట్లు లేని టెండరు నిరాకరింపబడును. ఇతర షరతులు ఆఫీసు కాలములో ఆఫీసులో చూడగలరు.

పనిపేరు	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టు
1. భావనారాయణ బుల్లెమ్మ కీలి గ్రావెలింగు	రు. 870/-	రు. 45/-
2. సిండికేటు సుబ్బారావు వీధి డ్రయను కట్టుట	1100/-	55/-
3. లోతువెల్ పద్ద డ్రయను కట్టుట	2900/-	145/-
4. మూడుపుంతలు ఇంకనుపద్ద కల్వర్టు నిర్మించు	820/-	45/-
5. లక్ష్మీదేవి చెర్వు దగ్గర కల్వర్టు నిర్మించు	970/-	50/-
6. రామారెడ్డిపేటలో డ్రయను కట్టుట	1400/-	70/-
7. కాకినాడ కాలువ బ్రిడ్జిపద్ద డ్రయను కట్టుట	2950/-	150/-

(సం) డి. రాధాకృష్ణారెడ్డి,
పర్సనల్ & గ్రామ్యాభివృద్ధి అధికారి ఇన్‌ఛార్జి.

ఏజంటు కావలెను

ఈ దిగువబోయే "ఆంధ్రజ్యోతి" దినపత్రికను పదానకు పెట్టి తమ పరంపరాధ్యతపై విక్రయించుటకు ఏజంటుకావలెను.

చెరుకుపల్లి — గుంటూరు జిల్లా

సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి"

"అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ ప్రతిపాదనకు స్వస్తి చెప్పలేదు"

లోకసభలో ప్రధాని ఇందిరాగాంధి ప్రకటన

అద్యతనభావిలో నెలకొనే అవకాశంలేని ప్రాజెక్టుపై ముందుగా పథకాలు వేయడం సహజంకాదని వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 7—

శాసనోల్లంఘనాన్ని అనుమతించరాదని ప్రభుత్వం కృతనిశ్చయంలో వున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు లోకసభలో చెప్పారు.

అయిదవ ఉక్కుఫ్యాక్టరీని స్థాపించాలన్న ప్రతిపాదనకు స్వస్తిచెప్పలేదని, అయితే అద్యతనభావిలో దాన్ని నెలకొల్పడానికి అవకాశం లేని కారణంగా దాని విషయమై పథకాన్ని రూపొందించడం వాస్తవానికి అనుగుణంగా కన్పించలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు లోకసభలో ప్రకటించారు.

అనిశ్చిత తీర్మానంపై చర్చకు సమాధానమిస్తూ విశాఖపట్నంలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపించాలని కోరుతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ఆందోళనను గురించి ప్రస్తావించకుండానే పై విధంగా చెప్పారు.

ఇందిర మంత్రివర్గంపై అనిశ్చిత తీర్మానాన్ని వసవాడు పెద్ద మెజారిటీతో త్రోసివుచ్చాడు.

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదం వాటిల్లినదని అన్నారు.

ప్రజాస్వామ్యవ్యవస్థ పరిరక్షణకు అందరూ ప్రభుత్వంతో సహకరించాలని ఆమె కోరారు.

ప్రధాని ప్రసంగిస్తున్న సమయంలోనే పార్లమెంట్ భవనం వెలుపల వేలాది ప్రదర్శకులను పోలీసులు చెదరగొడుతున్నారు పార్లమెంట్ భవనంపై దాడి చేయడానికి కూడా కొంతమంది ప్రదర్శకులు యత్నించారు.

పార్లమెంట్ భవనం వెలుపల పోలీసులు కాల్పులు జరుపుతున్నారని వసను వాయిదా వేయాలని ఎన్.ఎస్.ఎ. జనసంఘం సభ్యులు కోరారు.

కొంతమంది సభ్యుల వాకౌట్ చేయగా మరికొంత మందిని సభనుంచి వెళ్ళిపోవలసిందిగా అప్పుడు స్పీకర్ స్థానంలో వున్న డిప్యూటీ స్పీకర్ శ్రీ కృష్ణమూర్తిరావు అదేశించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం: కాలేజీల విద్యార్థుల సమ్మె

ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళన సందర్భంలో

హైదరాబాద్, నవంబర్ 7— విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు జరగాలని కోరుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన మొత్తం ఏడు కళాశాలల విద్యార్థులు సమ్మె చేస్తున్నారు.

పశువైద్య కళాశాల విద్యార్థి సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీసాదెండ్ల హరనాథ్ ఈ విషయాన్ని తెలియజేశారు.

శ్రీ హరనాథ్ నేటికి మూడు రోజులుగా నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారు. ఆయన రేపు తన దీక్షను విరమిస్తారు.

సెక్రటేరియట్ ముందు ఉక్కు ఫ్యాక్టరీ కోసం 25 మంది విద్యార్థుల నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

శ్రీ ప్రత్తి శేషయ్య దీక్ష కొనసాగింపు

శ్రీ ప్రత్తి శేషయ్య దీక్షను ప్రారంభించి నేటికి ఏడు రోజులు. ఆయన బలహీనంగా వున్నారు. ఇంతవరకు ఏ డాక్టరు ఆయనను చూడలేదు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులతో పాటు, పాలిటెక్నిక్, రెండు పారిశ్రామిక శిక్షణ సంస్థల విద్యార్థులు కూడా ఉక్కు ఫ్యాక్టరీ కోసం సమ్మెచేస్తున్నారు.

విద్యార్థి ప్రతినిధివర్గమొకటి ఉక్కు ఫ్యాక్టరీ కోసం సమ్మెలో పాల్గొనవలసిందిగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ.హెచ్. వెంకటేశ్వరరావును కోరింది.

సిలేరు కాల్పులలో గాయపడిన వారిలో ఒకరి మృతి

హైదరాబాద్ నవంబర్ 8—శ్రీకాకుళం జిల్లాలో ఎగువసిలేరు ప్రాజెక్టుకు చెందిన కార్మికులను చెదరగొట్టడానికి ఈ నెల రెండవ తేదీన పోలీసులు జరిపిన కాల్పులలో గాయపడిన వ్యక్తులలో ఒకరు మృతిచెందాడు, మరి ఎనిమిదిమందికి గాయాలు తగిలాయి. వారిలో ఒకని పరిస్థితి ప్రమాదకరంగా వున్నది.

తమ కోర్కెల సాధనకు ప్రాజెక్టు ఇంజనీర్ల నివాసంపై ప్రదర్శకులు దాడి చేసిన వ్యక్తులు ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారు.

తొలివార్తల ప్రకారం ముగ్గురు వ్యక్తులు మాత్రమే పోలీసు కాల్పులలో గాయపడినట్లు మాత్రమే తెలియవచ్చింది.

ప్రభుత్వ వ్యవసాయ విధానం

విఫలంకాలేదని రాజ్యసభలో కేంద్ర ఆహారమంత్రి వాదన

న్యూఢిల్లీ, నవంబరు 7—ప్రభుత్వ వ్యవసాయ విధానం విఫలమైనదని రాజ్యసభలో ఒక ప్రతిపక్ష సభ్యుడు చేసిన ఆరోపణను ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఖండించారు.

గత 20 సంవత్సరాలలో ప్రభుత్వ వ్యవసాయ విధానం విఫలం కావడంవల్లనే దేశం నేడు ఈ స్థితికి ఉన్నదని ఘూడు రాష్ట్రాలకో క్షామం కాటక పరిస్థితులు తాండవిస్తున్నాయని శ్రీ జి. మురహరి వాదించగా ఆహార మంత్రి ఈ ఆరోపణ సరికాదని మనం పైన శ్రోతలకో ఉన్నామని ఆహార వ్యవసాయ సమృద్ధతను సాధించడంలో విజయం సాధించామని ప్రభుత్వమేకాకుండా విపక్షాలు అభిప్రాయం కూడా ఇదేనని సమాధానమిచ్చారు. దురదృష్టవశాత్తు గత సంవత్సరం ఈయేడు వర్షాలు సరిగాలేవని అన్నారు.

లోకసభ నుంచి శ్రీమతి విమలాదేవి నిష్క్రమణ

న్యూఢిల్లీ, నవంబరు 7— ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి విరమాదనేని విమలాదేవి నేడు స్పీకరు ఆదేశంపై లోకసభ నుంచి నిష్క్రమించారు.

ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన పరిస్థితిని గురించి చర్చించాలని ఆమె కోరిన సందర్భంలో ఈ పరిణామం సంభవించింది.

సాదిక్‌పై, మరి ముగ్గురుమంత్రులపై ఆరోపణలు

ప్రెసిడెంట్‌కు మెమొరాండం

న్యూఢిల్లీ, నవంబరు 7 — జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎమ్. సాదిక్, అతని మంత్రివర్గ సహచరులు డి. పి. ధార్, త్రిలోచన్‌దత్, గులామ్ రసూల్ కార్, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు నయ్యద్‌మీర్ ఖాసింలపై అవినీతి, అక్రమ పక్షపాతం, అధికార దుర్వినియోగం ఆరోపణలు చేస్తూ జమ్మూ-కాశ్మీర్ రాష్ట్ర శాసనసభ సభ్యులు 14 మంది ఒక మెమొరాండాన్ని రాష్ట్రపతి అధ్యక్షులకు అందజేశారు.

ఈ మెమొరాండాన్ని వ్యక్తిగతంగా విడుదల చేస్తూ జమ్మూ కాశ్మీర్, జాతీయ మహాసభ అధ్యక్షుడు గ్యామ్‌లాల్ సప్రూ ఎం. పి, ఈ రాష్ట్రంలో రాజకీయ, శాంతి భద్రతల పరిస్థితులు ప్రమాదకరంగా మారాయని అధ్యక్షులవారిని ప్రవేశపెట్టాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వపు తుప్పరిపాలన వల్ల ఈ రాష్ట్రంలోని మూడు భాగాలు, జమ్మూ కాశ్మీర్, లడక్‌లలో విచ్ఛిన్నకర శక్తులు ప్రాబల్యం పెరుగుతున్నదని వివరించారు.

అలహాబాద్‌లో 20 మంది విద్యార్థుల అరెస్టు

అలహాబాద్, నవంబర్ 7— ప్రధాని ఇందిరా గాంధి విన్న ఇక్కడకు రావడానికి పూర్వం అలహాబాద్ యూనివర్సిటీ ఆవరణలో విద్యార్థుల సమావేశం జరుగుతుండంగా 20 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు.

నాలుగు లారీలతో పోలీసులు, సాయుధులైన కానిస్టేబిల్సు వచ్చి తమను చుట్టుముట్టారని తమపై లాఠీఛార్జి చేశారని విద్యార్థులన్నారు.

అయితే లాఠీఛార్జి జరగలేదని అధికారులు చెప్పారు.

తమకు చేరిన సమాచారం ప్రకారం సుమారు రెండువేలమంది విద్యార్థులు సెనేట్ హాలువద్ద సమావేశమయ్యారని, ప్రధాని విన్న ఇక్కడకు వచ్చినప్పుడు అమెముందు దౌర్జన్య ప్రదర్శనలు జరపాలని సంకల్పించారని తెలుస్తున్న అధికారులు చెప్పారు.

భీమవరంలో తిరిగి విద్యార్థుల ఆందోళన

తాలూకా కార్యాలయం వద్ద నిరశనదీక్ష

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, నవంబర్ 6 — ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళన సందర్భంలో భీమవరం తాలూకా ఆఫీసుముందు పలువురు బాలికలతో సహా ఎనిమిదిమంది విద్యార్థులు నేడు నిరశనదీక్షను ప్రారంభించారు.

తరిగి ఉద్యమాన్ని ప్రారంభించిన కాలేజీ విద్యార్థులు నిరాహారదీక్షలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుపై విస్తృత ప్రకటన జరిగేవరకు ఆందోళనను కొనసాగించాలని నిర్ణయించారు.

తూర్పు గోదావరి జిల్లాకు సైనిక దళాల తరలింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, నవంబర్ 6 — తూర్పు గోదావరి జిల్లాలో శాంతి భద్రతల సంరక్షణ నిమిత్తం సైనిక దళాలను పంపడం జరిగింది. అందులో ఒక దళం సైనికులను రాజమండ్రి పంపారు.

ఐదుగురు మితవాద కమ్యూనిస్టు శాసన సభ్యుల రాజీనామా

విజయవాడ, నవంబర్ 6 — విశాఖపట్నంలో అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన విషయమై కేంద్రప్రభుత్వం చేసిన ప్రకటనకు నిరసనగా అయిదుగురు మితవాద కమ్యూనిస్టు శాసనసభ్యులు తమ శాసనసభ్యత్వాలకు రాజీనామా సమర్పించారు.

శ్రీయుతులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, పేములపల్లి శ్రీ కృష్ణ, ఎన్. గిరిప్రసాద్, కె. నాగయ్య, పి కోటేశ్వరరావు, జి. ఎల్లమందారెడ్డి (పార్లమెంటు సభ్యుడు)లు నేడు రూపొందించిన రాజీనామాలు నేడు అందాయి. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పరిషత్ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ ప్రకటించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం నిర్ణయం

విశాఖపట్నం, నవంబర్ 6— అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన విషయంలో కేంద్ర ప్రభుత్వం తన ధోరణిని మార్చుకోనపక్షంలో తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామాచేయడానికి నిర్ణయించుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ పార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు ప్రకటన చేశారు.

ఢిల్లీలో అల్లకల్లోలం

(1 వ పేజీ తరువాయి)

చుట్టూ రెండుమైళ్ళ లోపల ఎట్టి ప్రదర్శనలు సాగించడానికి వీలుండదని అయన తెలిపారు.

ప్రభుత్వ భవనాల దగ్గరలోవున్న పెళ్ళకార్లకు, స్కూటర్లకు అల్లరిమూక చిచ్చు పెట్టగా పోలీసులు కాల్పులు జరిపినట్లు హోంమంత్రి చెప్పారు.

కాల్పుల ఫలితంగా గుంపు తిరోగమనం ప్రారంభించి, అసీములలోని పెళ్ళ ప్రయివేట్, పబ్లిక్ కార్లకు నిప్పు పెట్టిందని పెళ్ళ ప్రభుత్వ కార్యాలయ భవనాలను దహనం చేయడానికి ప్రయత్నించిందని శ్రీ నందా తెలిపారు.

అల్లర్ల కారణంగా ఏమేరకు నష్టం కలిగిందో ఇప్పుడే చెప్పడం సాధ్యం కాదని అయన అన్నారు.

పార్లమెంటుహౌస్‌కు చేరకముందే పబ్లిక్ ప్రయివేటు ఆస్తులను విధ్వంసంచేసిన సంఘటనలు చెదురుమదురుగా జరిగాయని అయన తెలిపారు.

మధ్యాహ్నం 1.30 గంటవరకు ప్రశాంతంగా ఊరేగింపు జరిగిందని, అటుపిమ్మట స్వామి రామేశ్వరానంద గుంపునుద్దేశించి ఉద్రేకాన్ని రెచ్చగొడుతూ క్రోధావేశంతో ప్రసంగించాడని హోంమంత్రి తెలిపారు.

30 నిమిషాలపాటు లోకసభ వాయిదా

జనసంఘం సభ్యుడు సభ ఉత్తర్వును ధిక్కరించిన ఫలితంగా

తనను బహిష్కరిస్తూ సభవారు ఆమోదించిన ఉత్తర్వును జనసంఘం సభ్యుడు స్వామి రామేశ్వరానంద్ ధిక్కరించిన ఫలితంగా లోకసభ నేడు 30 నిమిషాల పేపు వాయిదా పడింది.

లోకసభలో ప్రశ్నోత్తరాల సమయం ముగిసినతర్వాత గోరక్షణపై ప్రసంగించడానికి తనకు అనుమతి నివ్వాలని కోరుతూ జనసంఘంసభ్యుడు స్వామిరామేశ్వరానంద్ సభ కార్యక్రమాలకు అటంకం కల్పించారు.

స్పీకర్ ఉత్తర్వును ధిక్కరించినందుకు ఆయనను సభనుంచి బయటకు వెళ్ళవలసిందిగా ఆదేశించారు. ఆ తర్వాత సభవారు స్వామి రామేశ్వరానంద్‌ను పది రోజులపాటు సభనుంచి బహిష్కరిస్తూ తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని కూడా ధిక్కరించడంతో స్పీకర్ సభను 30 నిమిషాలపేపు వాయిదా వేశారు.

స్వామి రామేశ్వరానంద్‌ను ప్రస్తుత సమావేశంలో మిగతా కాలమంతా బహిష్కరించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా తీర్మానం ప్రతిపాదించారు. అయితే ప్రతిపక్షసభ్యుల అభ్యర్థనపై దాన్ని పదిరోజులకు తగ్గించారు.

ఈ తీర్మానాన్ని సభవారు 171.31 ఓట్ల తేడాతో ఆమోదించారు.

పై నిర్ణయాన్ని స్వామి రామేశ్వరానంద్ ధిక్కరించడం ఎట్ల జనసంఘ్ నాయకుడు శ్రీ యు. ఎం. త్రివేది, తదితర జనసంఘ సభ్యులు తమ విచారాన్ని వ్యక్తం చేశారు.

తాను, మిగిలిన జనసంఘ సభ్యులు సభనుంచి నిష్క్రమిస్తున్నామని పేర్కొంటూ తమతో బయటకు రావలసిందిగా రామేశ్వరానంద్‌ను శ్రీ త్రివేది కోరినప్పటికి అయన తన సీటునుంచి కదలలేదు.

గోవధ నిషేధ ఆందోళన

హైదరాబాదులో నిరశన దీక్ష

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 7. గోహత్యను నిషేధిస్తూ శాసనం చేయాలని "గోవధ బంద్ ఆందోళన సమితి"వారు బేగం బజార్‌లోని జగన్నాథస్వామి ఆలయంలో గత ఆరు రోజులుగా ఇట్లు జట్లుగా నిరశన దీక్ష కొనసాగిస్తున్నారు.

విన్నటి జట్టులో అరుగురు శ్రీలు పాల్గొన్నారు. వారందరూ 60 నుంచి 65 సంవత్సరాల వయస్సు గలవారే.

సంయుక్త సోషలిస్టు పార్టీ

ఎన్నికల లక్ష్యాలపై మధులిమాయె వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 7— వచ్చే జనవరి ఎన్నికలలో సంయుక్త సోషలిస్టుపార్టీ వంద లోకసభ స్థానాలకు,దాదాపు వెయ్యి అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తుంది.వివిధ ప్రతిపక్షాలతో ఎన్నికల నడ్డదాట్లను చేసుకుంటుంది.

సి.ఎస్.పి. పార్లమెంటరీ బోర్డు చైర్మన్ మధులిమాయే పత్రికా ప్రతినిధులకు ఈ సమాచారాన్ని తెలిపారు. ఈ బోర్డు తమ ఎన్నికల ప్రణాళికను పార్టీ టికెట్లపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించడానికి సమావేశమవుతున్నది.

కేరళ సివిల్ సప్లయిల డైరెక్టర్ శ్రీ కె. నారాయణన్ నవంబర్ ఆరవ తేదీన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుంచి ఆహారధాన్యాలు రవాణాకు అటంకాలు కలిగినందువల్ల మలబార్ ప్రాంతంలో తిండిగింజల సప్లయి నిలిచిపోదని చెప్పినట్లు కాలికట్ వార్త.

కాంగ్రెసు టిక్కెట్ల పంపకం

(1 వ పేజీ తరువాయి)

కెడ్డివర్గంయన్నలచిచిపట్టుసిఫారసులు జరిగిన తీరునుబట్టి తెలుస్తున్నది.

కాని నిజంగా జరిగినదేమిటంటే పాకిస్థాన్ ధృక్పథంతో కొన్ని ప్రధానమైన కేంద్రపు ఎలెక్షన్ కమిటీ విడిచిపెట్టినట్టు వి తం కాగలదు.

అవధాన్ధ అసెంబ్లీ స్థానానికి రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ కె.రామప్రసాద్ స్థానంలో శ్రీ మందలి కృష్ణారావు పేరును సిఫారసు చేశారు.

శ్రీ నన్నపనేని వెంకట్రావు పేరును జిల్లా స్థాయిలో ఉభయ వర్గాల సిఫారసు చేసినప్పటికి నియోజకవర్గంనుంచి గాని, పొన్నూరునుంచి గాని అయన పేరు సిఫారసు కాలేదు.

శ్రీయుతులు ఎం. హరిశ్చంద్ర ప్రసాద్, ఎం.వి సుబ్బరాజు (ఫిఫిడ్) అవం సంజీవరెడ్డి కృష్ణంరాజుబహద్దర్‌లపేరు కూడా ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ టిక్కెట్లను నిరాకరించింది.

తణుకుకు శ్రీ ముదిగంటి జగన్నాథరావు పేరును, ఏలూరుకు శ్రీ మాలే వెంకట నారాయణ పేరును, విజయవాడ రెండవ నియోజక వర్గానికి శ్రీ మద్దిపర్ల దిట్టి పేరును, విజయవాడ ఒకటవ నియోజకవర్గానికి శ్రీ కంచేటి సత్యనారాయణ పేరును, గుడివాడకు శ్రీ అదునుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు పేరును సిఫారసు చేశాడు.

గుంటూరుజిల్లాలో బాపట్ల, గురజాల, మాచెర్ల, నిడుకొండ నియోజకవర్గాల అభ్యర్థులను ఇంకా నిర్ణయించలేదు.

శ్రీ పి.వి.జి. రాజు విజయవగరం నియోజక వర్గాన్ని కోరగా అయనకు నీయనివల్లం నియోజవర్గాన్ని సిఫారసు చేశారు.

విజయవగరంనుంచి శ్రీ బొట్టం శ్రీరామమూర్తి పేరును సిఫారసు చేశారు.

మొత్తం 186 అసెంబ్లీ నియోజక వర్గాలలో అయిదుగురు శ్రీలను, అర్హులు ముస్లింలను మాత్రమే కమిటీ సిఫారసు చేయడం అతిక్రూరం. శ్రీలకు ఇరోధిక ప్రాతినిధ్యమివ్వాలని ఎ. ఐ. సి. సి. పదేపదే సూచించినప్పటికీ ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ అ సవయాన్ని పూర్తిగా విస్మరించింది.

ఎన్నికలలో పోటీ చేయడమా, లేదా అనే విషయమై ఎంతోకాలంగా అస్థిర మనస్కుడైవున్న ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి వాయల్పాడు అసెంబ్లీ సీటును ప్రత్యేకించారు.

లోకసభ జాబితాలో కొన్ని విశేషాలు

లోకసభ జాబితాలో శ్రీ ఎం.తిరుమలరావు, శ్రీ జె. రాజేశ్వరరావు వంటి కొందరు ప్రముఖులకు స్థానం లేకపోవడం ముఖ్యవిశేషం.

లోకసభకు పోటీచేయడానికి శ్రీ కొత్త రమారామయ్య పేరును సిఫారసుచేసి, తన న్యాయ ప్రియత్వాన్ని చాటుకొనడానికి అధికార వర్గం ప్రయత్నించింది. కాని అయనకు గుంటూరుకంటిదుబలుగా ఒంగోలును కేటాయించింది. పోయిన రెండుదుర్మలనుంచి అయన గుంటూరుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

గుంటూరుకు శ్రీమతి కొండా పార్వతీదేవి పేరును సూచించారు. ఆమె కొండా వెంకటప్పయ్య పంతులు కుమార్తె. పంతులు గారికి తన వార్షిక జయంత్యుత్సవాలు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఆమె ఎప్పుడూ రాజకీయాలలో పెద్దగా పాల్గొనివుండలేదు. తన తండ్రి కాలంలో కూడా ఆమె రాజకీయాలపట్ల ఆసక్తి ప్రదర్శించివుండలేదు. ఆమెకు పోటీ చేయడం ఇష్టంలేకపోయినా టిక్కెట్టు ఇవ్వజూపినట్లు భావిస్తున్నారు.

తండ్రికి సున్నా : తనయునికి సీటు

అవధగడ్డ అసెంబ్లీ సీటుకు శ్రీ శివరామప్రసాద్ టిక్కెట్టు కోరితేదాన్ని తిరస్కరించి, బందరు లోకసభ సీటుకు ఆయన కుమారుడు శ్రీ అంకినీడు ప్రసాద్ పేరును కమిటీ సిఫారసుచేసింది. కాంగ్రెసు పార్టీనుంచి రాజాలందరిని తొలగించాలన్న ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని వాదానికికూడా ఇది విరుద్ధం.

లోకసభ నియోజకవర్గాలు

ఎలెక్షన్ కమిటీ 35 స్థానాలకు మాత్రమే సిఫారసులు చేసింది. మిగిలిన అరు సీట్లకు అభ్యర్థులను సిఫారసుచేసే అధికారాన్ని వదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి. కాంగ్రెసు లెజిస్లేటివ్ పార్టీ నాయకునికి అప్పగించారు.

ఎలెక్షన్ కమిటీ చేసిన సిఫారసులు ఇవి:

భద్రాచలం : శ్రీ మతి రాధాబాయి. బొబ్బిలి : శ్రీ పి. రామస్వామినాయుడు. అనకాపల్లి : శ్రీ కె. వెంకటరామేశం.

కాకినాడ : మహమ్మద్ ఇస్మాయిల్. రాజమండ్రి : శ్రీ క్రొవ్విడి లింగరాజు. తుమలాపురం : శ్రీ బి.ఎస్. మూర్తి, నర్సాపురం : శ్రీ గాదిరాజు జగన్నాథరాజు.

ఏలూరు : శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ, గుడివాడ : శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య.

విజయవాడ : డాక్టర్ కె.ఎల్. రావు, మచిలీపట్నం : శ్రీ వై. అంకినీడుప్రసాద్, ఒంగోలు : శ్రీ కొత్త రమారామయ్య. గుంటూరు : శ్రీమతి కొండా పార్వతీదేవి; నరసరావుపేట: శ్రీ మద్దిపర్వం.

కావలి: శ్రీ బెజవాడ గోపాలరెడ్డి. నెల్లూరు: శ్రీ ఆర్. దేవదానం, కడప: శ్రీమతి కె. రామనుబ్బమ్మ. హిందూపురం: శ్రీ కె. వి. శ్రీనివాసరెడ్డి. అనంతపురం: శ్రీ కె. అంధోనీరెడ్డి లేదా శ్రీ ఎ. వెంకటరెడ్డి.

కర్నూలు: శ్రీ దామోదరం సంజీవయ్య, నంద్యాల: శ్రీమతి యశోదరెడ్డి. నాగిరెడ్డి కర్నూలు: శ్రీ కె. వి. ముత్యాలరావు.

మహబూబ్‌నగర్ : శ్రీ పి. హనుమంతరావు. హైదరాబాద్: శ్రీ బూర్గుల రామకృష్ణారావు. సికింద్రాబాద్ : సయ్యద్ హుస్సేన్ జహీర్, సిద్దిపేట: శ్రీ జి. వెంకటస్వామి. మెదక్ : శ్రీమతి పంగం లక్ష్మీబాయి.

బోధాన్ : శ్రీ పి. రంగారెడ్డి. ఆదిలాబాద్ : శ్రీ జి. నారాయణరెడ్డి. పెద్దపల్లి : శ్రీ ఎం.ఆర్. కృష్ణ, కరీంనగర్ : శ్రీ ఎ. రామారావు. వరంగల్లు : శ్రీ టి. ఎస్. మూర్తి. ఖమ్మం: శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ. నల్లగొండ: మహమ్మద్ యూనస్ సలీమ్, మిర్యాలగూడ: శ్రీ జి. ఎస్. రెడ్డి

ఇంకా అభ్యర్థులను సిఫారసు చేయవలసిన అరు పార్లమెంట్ సీట్లు ఇవి:- శ్రీకాకుళం, పార్వతీపురం, విశాఖపట్నం, తిరుపతి, రాజంపేట, చిత్తూరు.

అసెంబ్లీ నియోజకవర్గాలు

శ్రీకాకుళం జిల్లా

ఇచ్ఛాపురం : ఉప్పాడు రంగబాబు. పోంపేట: పట్టి తులసీదాసు. పెక్కలి: యాగిళ్ళ విశ్వనాథం, హరిశ్చంద్రపురం:- టి. పాపారావు, పరవస్సపేట :- బగ్గు పరోక్షమ్మ, పాతపట్నం (షెడ్యూలు కులాలు) పోతుల గున్నయ్య. కొత్తూరు (షెడ్యూలు తెగలు):-మేకల సుందరనారాయణ, నాగూరు (షెడ్యూలు తెగలు) :- ఆర్డాకుల లక్ష్మీనాయుడు, పార్వతీపురం (షెడ్యూలు తెగలు) జల్లు ఎర్రకునాయుడు, సాలూరు (షెడ్యూలు తెగలు):-లోయిన రాజయ్య, బొబ్బిలి: తెంటు లక్ష్మణనాయుడు, పెదమానాపురం :-వానిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు, ఉణుకూరు : పాలవలస సంగము నాయుడు, పాలకొండ (షెడ్యూలు కులాలు) : కొత్త పల్లి నరసయ్య, నరసికటకం : త్రిపురన రామదాసు, శ్రీకాకుళం : అందవరపు తవిటయ్య, ఎచ్చెర్ల: గొర్లే శ్రీరాములునాయుడు, పొందూరు: బుకలాపు లక్ష్మణదాసు, టీపుపుపల్లి: కొల్లా సన్యాసి అప్పలనాయుడు లేదా అడ్డే రామారావు.

విశాఖపట్నం జిల్లా

గజపతినగరం: రాడి సన్యాసినాయుడు, విజయవగరం: బొట్టం శ్రీరామమూర్తి. బోగాపురం:కొమ్మారు అప్పడదొర, భీమునిపట్నం: పి.వి.జి. రాజు, విశాఖపట్నం: పీ వి, భానోజీరావు,విశాఖపట్నం2: కె. శ్రీరామమూర్తి. ఆనకాపల్లి: ఏన్. సూర్యనారాయణ. మాడుగుల:: శ్రీమతి రామకుమారి దేవి, శృంగవరపుకోట: కొల్లా అప్పలనాయుడు.

పాడేరు : (షెడ్యూలు తెగలు) టి. చిట్టినాయుడు. గొంప : జి. కృష్ణానాయుడు పోడవరం: ఇలపకర్తి సత్యనారాయణ, అనకాపల్లి:వి. అప్పారావు, పరవాడ:ఎస్.ఆర్.ఎ సూర్య అప్పలనాయుడు, ఎలమంచిలి : వి. సన్యాసినాయుడు, పాయకరావుపేట : (షెడ్యూలు కులాలు) జి సూరన్న, నర్సీపట్నం:ఆర్.ఎస్ సూర్యనారాయణరాజు, చింతపల్లి: డి. కొండలరావు,

తూర్పుగోదావరి జిల్లా

ఎల్లవరం: సి. హెచ్. మల్లిఖార్జున. బూడగపూడి :- వడ్డి ముత్యాలరావు, రాజమండ్రి : -పోతుల వీరభద్రరావు, కడియం- లంకతిన సుబ్బారావు,జగ్గంపేట :-వంతం వస్త్రాలం. పెద్దాపురం (పేరు ప్రకటించలేదు) ప్రత్తిపాడు:- వడుకుల జోగిరాజు. తుని:- చింతకాయల చినసూర్యనారాయణమూర్తి.

పిఠాపురం : వై. సూర్యనారాయణమూర్తి సంపర : చెక్కపల్లి వేంకటరత్నం కాకినాడ : దంటు భాస్కరరావు. కాశీంకోట : ఈలిపాడపల్లి, అనపర్తి : కల్లూరి రామకృష్ణ చౌదరి రామచంద్రపురం : పి. సత్యనారాయణ రెడ్డి. పామర్రు: ఎస్. వి. పి. పట్టాభిరామారావు. చెయ్యేరు : నల్లా వెంకటరావు, అల్లవరం : పి. పిం రామరావులు. అమలాపురం: కె. ప్రభాకరరావు. కొత్తపేట: పెనుమత్స సత్యనారాయణరాజు. రవగం: గద్దం మహాలక్ష్మి. రాజోలు: వై. బాపిరాజు.

పశ్చిమగోదావరి జిల్లా

నరసాపురం : పి. శేషావతారం, పాలకొల్లు: పి. హెచ్. సూర్యారావు, ఆచంట: దాసరి పెదముత్యాలు. పీలవరం: నాచు వెంకట్రామయ్య, ఉండి: గోకరాజు రంగరాజు, పెనుగొండ: జె లక్ష్మయ్యనాయుడు. తణుకు: ముదిగంటి జగన్నాథశాస్త్రి, అత్తిలి: జయవరపు వీరభద్రరావు. తాడేపల్లిగూడెం: అల్లూరి కృష్ణారావు, దెందులూరు: ఎ.హెచ్. ఎస్. ఆర్. పి. మూర్తిరాజు. చింతలపూడి: ఎమ్. రామమోహనరావు. ఏలూరుపట్నం: మాలే వెంకట నారాయణ, గోపాలపురం : తానేటి వీరరాఘవులు, కొవ్వూరు : కల్లూరి బాపిరెడ్డి, పోలవరం : కొండపోలు రామిరెడ్డి చింతలపూడి : జి. పిల్లిమూర్తి.

కృష్ణా జిల్లా

జగ్గయ్యపేట : రేటాల బుచ్చిరామశేషయ్య శ్రేష్ఠి. నందిగామ : అనుమనపల్లి సూర్యనారాయణరావు. విజయవాడ తూర్పు: కుంచేడు సత్యనారాయణ, విజయవాడ పశ్చిమం: మద్దిపర్ల దిట్టి. కంకిపాడు: అక్కినేని భాస్కరరావు. మైలవరం: టి. వెంకటమబ్బయ్య. లేదా పేట బాపయ్య, తిరువూరు: మోదుగు వెంకటరత్నం. గూడివాడ: ఎమ్ ఆర్. అప్పారావు. గన్నవరం: వెలివెల సీతారామయ్య. ఉయ్యూరు :. కాకాని వెంకటరత్నం, గుడివాడ:. అదునుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం, ముదినేవల్లి :- బొప్పన హనుమంతరావు. కైకలూరు :- కమ్మిలి అప్పారావు. పమర్రేశ్వరం :- పిన్నింటి పమిదేశ్వరరావు. నందిగడ్డ :- పి లక్ష్మణరావు, నిడుమోలు :- కనుమూరి సోమేశ్వరరావు,అవనిగడ్డ :- ఎమ్ వెంకట కృష్ణారావు.

గుంటూరు జిల్లా

కూచినపూడి:- అవగాని భగవంతరావు, రేపల్లె:- సింగం బసవపున్నయ్య,పేమూరు:- శరణు రామస్వామి చౌదరి, దుగ్గిరాల:- బంటు గోపాలరెడ్డి, తెనాలి:- మన్నే సత్యనారాయణ, పొన్నూరు :- పి. అంకినీడు ప్రసాదరావు, బాపట్ల: (పేరు ప్రకటించలేదు) చీరాల: నూతలపాడు జోషెఫ్, పర్చూరు భవనం కోటిరెడ్డి లేదా మద్దుకూరి నారాయణరావు, ఒంగోలు: పోతుల చెంచయ్య. పంతనూతలపాడు: ఆరేటి కోటయ్య. అద్దంకి : మోపర్తి పున్నయ్య చౌదరి లేదా దాసరి ప్రకాశం. చిలకలూరిపేట: మాటి వెంకటేశ్వర్లు. పరచూరుపేట: కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రత్తిపాడు: సి.హెచ్. రామయ్యచౌదరి, గుంటూరు-1 మహమ్మద్ అబ్దుల్ ఖుద్దుస్, గుంటూరు-2: ఎంగిళ్ళశెట్టి తిరుపత

పశ్చిమ గోదావరిలో ప్రశాంత పరిస్థితి

కలెక్టర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, నవంబర్ 7—మద్రాసు వెళ్ళరలసిన మెయిల్, ఎక్స్‌ప్రెస్ రెండు బండ్లు వారంరోజుల తర్వాత నిన్న ఇక్కడకు వస్తాయి. వీటిలో కేవలం పద్య సైడింగ్‌లో ఎక్కువపోయిన ప్రయాణికులు మాత్రమే వున్నారు.

కలెక్టర్ శ్రీ సుబ్రహ్మణ్యం, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ రామకృష్ణబెట్టి కూడా ఎక్స్‌ప్రెస్ రైలులో వున్నారు. పశ్చిమ గోదావరిలో పరిస్థితి శాంతియుతంగానే వున్నదని వారు చెప్పారు. ప్రజలు రైళ్ళ రాకపోకల కోసం ఆతురత పడుతున్నారు.

విద్యార్థులు సమ్మెను విరమింపచేసినట్లు ఆర్. డి. ఓ. శ్రీ నారాయణ చెప్పారు. ఆర్. టి. సి. బస్సులు కూడా తిరుగుతున్నాయి. నేటి నుంచి అదనపు బస్సులు నడపవలసి అనుకొంటున్నారు.

జనసంఘం నాయకుని ప్రకటన

ఆంధ్రప్రదేశ్ జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఎల్. ఎన్. వెంకట్రాయుడు ఒక ప్రకటనలో కాంగ్రెసులోని ముఠాతగవులే ఉక్కుఫ్యాక్టరీ రాకుండాపోవడానికి కారణమని అన్నారు.

31 మంది ప్రాణాలు పోగొట్టుకొనవస్తే ముఖ్యమంత్రి, అమృతరావు ప్రజలను వంచించారని మొత్తంమీద ప్రభుత్వానికి అయిదు కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని జనసంఘ అన్నారు.

ఆంధ్రలో ఫ్యాక్టరీ సాధించలేని ముఖ్యమంత్రి, శాసన సభ్యులు రాజీనామా చేయాలని, కాబట్టి వైదిక విచారణ జరపాలని జనసంఘ డిమాండ్ చేశారు.

గుంటూరులో ఆందోళనలో జనసంఘం కూడా పాల్గొంటుందని ఆయన చెప్పారు.

రాజమండ్రిలో ప్రజాభిప్రాయసేకరణ కమిటీ అధ్యక్షుడు కాకరపర్తి భావనారాయణ, ఆ కమిటీ కార్యదర్శి కార్యక్రమంలో నేడు శ్రీయుతులు వెంకటస్వామి, కె. రామచంద్రయ్య, పీరభద్రరావు, సిహెచ్. శ్రీనివాసరావు, ఏ. దానయ్య, డాక్టర్ వి. కృష్ణారావు, కాకాని, కె. ప్రకాశరావు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో ఉద్రిక్త తగ్గుదల

తాడేపల్లిగూడెం, నవంబర్ 7—మూడవ తేదీ నుంచి ఇక్కడ పౌరజీవితం మామూలుగా కొనసాగుతున్నది. పోస్టల్ సంచిక పట్టాలో ఉద్యోగుల రవాణా చేస్తున్నారు.

సమ్మెను బాగ్గవరంలో కూడా స్థానిక విద్యార్థులు కొనసాగించారు.

నవంబర్ మూడవ తేదీన పెంటపాడు పోస్టాఫీసు ఉద్యోగి పై దుండగు లెవరో స్థానిక పోలీసులు, రెవిన్యూ అధికారులు వస్తున్నారని అదుపులో పెట్టగలిగారు. పెంటపాడు, పూళ్ళలో కొందరి కేంద్ర మంత్రులు, కాంగ్రెసు అధ్యక్షుని గడ్డి బొమ్మలను తగులబెట్టారు.

తహశీల్దారు శ్రీ వి. ఎ. సుబ్బారావు కాంతిని సంకోల్పడానికి సంఘాన్ని ఏర్పాటు చేశారు. శ్రీయుతులు ఎం. నారాయణ, ఎం. జగన్నాథరావు, వి. రామచంద్రుడు అనబడు వక్తులతో మూడవ తేదీన సంప్రదించారు.

ఉక్కు ఫ్యాక్టరీ కోసం ఆందోళన

నెల్లూరులో విద్యార్థుల ఊరేగింపు, సభ

తొమ్మిదవ తేదీన హర్తాళ్‌కు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) నెల్లూరు, నవంబరు 7—

విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణాన్ని కోరుతూ నేటి ఉదయం ఇక్కడ సుమారు మూడువేలమంది విద్యార్థులు వినాదాంతో పురవీధులలో ఊరేగి, బహిరంగ సభ జరిపారు.

ఊరేగింపులో వి. ఆర్. కాలేజి, బి. టి. బి. కాలేజి, పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థులు పాల్గొన్నారు. ఊరేగింపు వెంట జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె శరణ్, అసిస్టెంటు సూపరింటెండెంటు శ్రీ రామచంద్రరావు, తహశీల్దార్ తదితర అధికారులున్నారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూచారు. పట్టణంలో ముందుగానే పోలీసు బందోబస్తును కల్పించేశారు.

అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్ గడ్డి బొమ్మను తమతో ఊరేగించి, వి. ఆర్. కాలేజి గేటువద్ద దానిని దగ్ధం చేశారు.

వి. ఆర్ కాలేజి మైదానం వద్ద జరిగిన బహిరంగ సభలో విద్యార్థి నాయకులు ఉపన్యసిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఇతర రాష్ట్ర మంత్రులు, కేంద్రంలోని ఆంధ్ర మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపన ప్రయత్నం పూర్తయేవరకు రాజీనామా ఇవ్వవలసిన్నారు.

ఈ సందర్భంలో నుద్రాను రాష్ట్రంపై జరిగిన విద్యార్థి నాయకులు అందించారు. శ్రీ అమృతరావు వ్రాసి పంపవలసినదిగా దీని వినాదాంతచేశారు.

తమ సమ్మెను కొనసాగించవలసినవారు తీర్మానించారు. తొమ్మిదవ తేదీన పట్టణంలో పూర్తి హర్తాళ్ జరిపింపవ నిర్ణయించారు. ఊరేగింపును ప్రశాంతంగా నిర్వహించారు.

పది రోజులపాటు విద్యార్థులు బట్టుబట్టుగా నిరాహారదీక్షవహిస్తే కనీసం చూచి, పలకరించకపోవడానికయినా పట్టణంలోని కానవచ్చుట. తదితర ప్రముఖులు ఒక్కరూ రానందుకు బహిరంగసభలో విద్యార్థులు తమ విరసనను ప్రకటించారు.

ఉక్కుఫ్యాక్టరీ సాధనకు ప్రశాంతంగా ఆందోళన

కాకినాడ పట్టణ కాంగ్రెస్ తీర్మానం

కాకినాడ, నవంబర్ 7— కాకినాడ పట్టణ కాంగ్రెసు కమిటీ నేడు ఉదయం ఇక్కడ శ్రీ డి. వి. ప్రసాదరావు అధ్యక్షతన సమావేశమై కాకినాడలో ఉక్కుఫ్యాక్టరీ ఆందోళన సందర్భంగా పోలీసుల లాఠీ చార్జీలో వృద్ధురాలైన పోడావెంకటరత్నం శ్రీ వీ. బాబూరావుపట్ల పాపభూతిని వ్యక్తంచేస్తూ తీర్మానించింది.

రాష్ట్రంలో ఉక్కుఫ్యాక్టరీ ఆందోళన సందర్భంగా ప్రాణాలను కోల్పోయిన విద్యార్థులకు జోహారుర్పిస్తూకూడా తీర్మానించారు.

పోలీసు లాఠీచార్జీలో వృద్ధురాలైన శ్రీమతి బాబూరావు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని, వి. ఆర్. ప్రభుత్వ కళాశాలలో పోలీసులు లాఠీచార్జి జరపడానికి దారితీసిన పరిస్థితులను గురించి న్యాయవిచారణ జరిపి చాలని విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

అంగ్లో అమెరికన్ నిపుణుల బృందం సిఫారసులమేరకు విశాఖపట్నంలోనే అయిదవ ఉక్కుఫ్యాక్టరీని స్థాపించే విషయమై కేంద్రప్రభుత్వం చేసిన ప్రకటన విరాళాలవలెనంగా వున్నదని సమావేశం వెలిబుచ్చింది.

ఉక్కుఫ్యాక్టరీ సాధనకు ప్రశాంతంగా ఆందోళనను కొనసాగించడానికి తీర్మానించబడింది.

రాజమండ్రి పట్టణ కాంగ్రెసు కార్యకర్తల తీర్మానం

హైదరాబాద్, నవంబరు 7 — ఉక్కుఫ్యాక్టరీ సమస్యను వెంటనే పరిష్కారంచేయాలని కేంద్రంలోని ఆంధ్ర మంత్రులు, ఆంధ్ర పార్లమెంటు సభ్యులను కోరడానికి నిన్న ఇక్కడ జరిగిన రాజమండ్రి కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో తీర్మానించారు.

పార్లమెంటు మాజీ సభ్యుడు డాక్టర్ కె. ఎల్. నరసింహారావు అధ్యక్షత వహించారు.

ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన విషయమై కేంద్ర ప్రభుత్వం వహించిన ధోరణికి విరసన తెలియజేయడానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి సమావేశం విజ్ఞప్తిచేసింది.

లోకసభలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి చేసిన ప్రకటన ద్వారా ఆంధ్రకు అవమానం జరిగినందుకు విరసనగా వచ్చే జనవరి ఎన్నికలలో అసెంబ్లీకి పోటీచేయడానికి తాము పెట్టుకున్న దరఖాస్తును ఉపసంహరించుకోవాలన్న తన నిర్ణయాన్ని తెలుపుతూ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడికి, ముఖ్యమంత్రికి రాజమండ్రి నాణ్యమండలి అధ్యక్షుడు శ్రీ కొత్త రాంబాబు నేడు టెలిగ్రాంలు పంపారు.

రాజమండ్రిలో విశ్రాంతి గదులకు విప్పు

రాజమండ్రి రామేశ్వరంలో చుట్టుపక్కల అయిదు మైళ్ళ ప్రాంతం వరకు నిన్నటినుంచి 20 వ తేదీ వరకు ఊరేగింపులు, ప్రదర్శనలు, బహిరంగ సభలను నిషేధిస్తూ 144వ సెక్షన్ ప్రవేశపెట్టారు. ఈ విషయాన్ని పోలీసులు నేడు మైకుల ద్వారా ప్రకటించారు.

నవంబర్ 20 వ తేదీ వరకు అన్ని విద్యా సంస్థలను మూసివేస్తూ ఉత్తర్వులిచ్చారు.

రాజమండ్రి రైలు స్టేషన్‌లో మొదటి రెండవ తరగతుల ప్రయాణీకుల విశ్రాంతి గదులకు గత రాత్రి నిప్పుపెట్టబడ్డు, ఎక్కువ నష్టం జరగకుండానే అర్పివేసినట్టు తెలుస్తున్నది.

మండపేటలో పోస్టాఫీసుపై దాడి

రామేశ్వరం, నవంబర్ 7— అయిదవ ఉక్కుఫ్యాక్టరీని విశాఖపట్నంలో స్థాపించే విషయమై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చేసిన ప్రకటనకు నిరసనగా మొన్న రాత్రి ప్రదర్శకులు మండపేట పోస్టాఫీసుపై దాడి చేసి రికార్డులను తగులబెట్టారు.

విడదవోలులో కట్టుదిట్టంగా పోలీసు బందోబస్తు

సూపరింటెండెంటు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విడదవోలు, నవంబరు 7— విశాఖ జిల్లాలో మచిలీపట్నం వారంరోజుల నుంచి నిలిచివున్న హౌరా-మద్రాసు మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్ళను నడుపుటకు చేయడానికి తగిన ఏర్పాట్లుచేసే నిమిత్తం నిన్న గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం, పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. రామకృష్ణబెట్టి విడదవోలు రైల్వే స్టేషన్‌ను సందర్శించారు.

వందమందికి పైగా ప్రయాణీకులకు ఉపకరంగా భోజన వసతిసౌకర్యాన్ని సమకూర్చడానికి కూడా ఏర్పాట్లు జరిగాయి.

జిల్లాలోని అన్ని ప్రాంతాలలో పోలీసు బందోబస్తుకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని పోలీసు సూపరింటెండెంట్ తెలియచేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు తగిన చర్యలను గైకొన్నట్టుకూడా ఆయన చెప్పారు.

ఆర్. డి. ఓ. శ్రీ పి. అబ్బన్న, తహశీల్దార్ శ్రీ వెంకటస్వామి, దేవుటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎం. జగన్నాథరావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. వెంకటరావు ప్రభృతులు స్థానిక ప్రజలను హైస్కూలులో సమావేశపరచి విజిలెన్స్ కమిటీలను ఏర్పాటుచేశారు. అడ్వొకేట్ శ్రీ ఎన్. వి. వి. ఆర్. అంజనేయులు ఈ కమిటీకి కన్వీనరుగా వ్యవహరిస్తారు.

పట్టణంలో విద్యార్థులు నేడు, నిన్న తరగతులకు హాజరయ్యారు.

పరిశోధనల ద్వారా ఆయుర్వేదాభివృద్ధి

పూర్తి వినియోగంలోకి ఈ వైద్య విధానాన్ని తేవాలని కేంద్ర ఆరోగ్యమంత్రి వివరణ

వారణాసి, నవంబరు 7—

"ఆయుర్వేద వైద్యవిధానం అమూల్యమైనది. ఆ విజ్ఞానాన్ని పరిశోధనల ద్వారా వెలికితెచ్చి మానవసేవకే వినియోగించుకొనా"లని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిణి డాక్టర్ సుశీలానయ్యార్ ఇక్కడ పేర్కొన్నారు.

కండ్లు, చెవి, నాసిక, గొంతువ్యాధులపై గోష్ఠికి డాక్టర్ సుశీలానయ్యార్ ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు. వారణాసి సంస్కృత విశ్వవిద్యాలయంలో ఆయుర్వేద ఔషధాలద్వారా ఈ వ్యాధులకు చేసే చికిత్సను పరిశీలించడానికి ఈ గోష్ఠి ఏర్పరచబడినది.

క్రిస్తుకుపూర్వం బదర శతాబ్దం కాలం నుంచి భారత దేశంలో వైద్యవిద్య అభివృద్ధి చెందినదని ఈ వైద్యవిద్యలోని ఒక్కొక్క విభాగంలో ప్రత్యేక విజ్ఞానాన్ని సాధించడం నేటి అవసరత అని కేంద్రఆరోగ్యమంత్రిణి వివరించారు. వైద్యంలో ఎనిమిదివిభాగాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు.

ఈ గోష్ఠిలో శల్య శస్త్రచికిత్సకు సంబంధించి ప్రధానంగా చర్చింపబడుతుంది.

ఈ శల్య చికిత్సకు వారణాసికి భారతీయ వైద్య చరిత్ర పెర్పరి నప్పటి నుంచి సంబంధం ఉన్నదని, ఇక్కడ ధన్వంతరి శుశ్రుతాన్ని బోధించారని శస్త్ర చికిత్సా విధానానికి ఇదే మూలమని ప్రపంచంలో ధన్వంతరియే తొలి శస్త్ర వైద్యుడని విశ్వ అభివర్ణించారు.

ఆ నాడు నేటివలె శాస్త్రీయ విజ్ఞానం ప్రయోగశాలలు అభివృద్ధి చెందకున్నా వ్యాధి నిర్ణయాన్ని సరిగాచేసి తగు చికిత్స జరపేవారని విన్న రీతుల వ్యాధిగ్రస్తుని పరీక్షించి రోగ నిర్ధారణ చేసేవారని వీరన్నారు.

ప్రతిపక్షంలో కూడిన అధికధరల వ్యతిరేక సంఘం మద్రాసు శాఖ ఆధ్వర్యాన నవంబర్ ఆరవ తేదీన జరిగిన బహిరంగ సభ రోజుకు తలవరి ఆర లిటర్ నిమ్యాన్ని సప్లయిచేయాలని కోరింది.

మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులు

